# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 05-5-2024 సంపుటి: 17 సంచిక: 55 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం అద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎన్నికలు ముగిసాక మెట్రో విస్తరణపై డిపిఆర్

**హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**



హైదరాబాద్,మే4: లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మెట్రో రెండో దశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో..

## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబపార్టీ

**బిజెపి మాత్రమే దేశంకోసం పనిచేసే పార్టీ**

**మేధావులతో సదస్సులో మాజీ గవర్నర్ తమిళసై**




సంగారెడ్డి,మే4: కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది

మిగతా 2లో..

## ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

నేడు రాష్ట్రానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

ఉదయం 11గంటలకు నిర్మల్‌లో ప్రచారసభ

సాయంత్రం అలంపూర్‌లో మరో సభలో ప్రసంగం



హైదరాబాద్,మే4: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండుసార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది. ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే

మిగతా 2లో..

## రాహుల్ యువరాజు అయితే మోడీ చక్రవరి

ప్రజలకోసం పాదయాత్ర చేసిన ఘనత రాహుల్‌ది

మోడీ మాత్రం రాజప్రసాదం వీడిరాని నిరంకుశ నేత

గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు

అహ్మదాబాద్,మే4: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన సోదరుడు రాహుల్ గాంధీని యువరాజు గా సంబోధిస్తుండటంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం రాహుల్ 4,000 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే, ప్రధాని మోదీ తన రాజభవనంలో కూర్చుని రైతుల దుస్థితిని పట్టించుకోవడం లేదని గుజరాత్‌లోని బనస్కాంతలో శనివారంనాడు జరిగిన

మిగతా 2లో..





# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

## ఇది నిజంకాదని బిజెపి నేతలు చెప్పడంలేదు

ఆర్ఎస్ఎస్ విధానాలు అమలుచేసే యత్నం

రుణమాఫీ చేసి తీరుతాం.. హరీష్ రెడీగా ఉండు

కరెంట్ కోతలపై కేసీఆర్ విమర్శలు అర్థరహితం

7లక్షలకోట్లు అప్పు చేసిపెట్టిన ఘనుడు కేసీఆర్

భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి

కొత్తగూడెం,మే4: రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని

మిగతా 12లో..

## రోహిత్ వేముల కేసు పునర్విచారణ

సిఎం రేవంత్‌ను కలిసిన రోహిత్ తల్లి

న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్,మే4: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య కేసును తిరిగి విచారించాలని





## నిప్పులు కక్కుతున్న సూరీడు

**46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదు**


హైదరాబాద్,మే4: రాష్ట్రంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు, వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేటి వరకు రాష్ట్రంలో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కాగా,

మిగతా 12లో..

## ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడు

**తేల్చేసిన తెలంగాణ పోలీసులు**

హైదరాబాద్,మే4: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చేశారు. ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేర్చుతో కోర్టులో మెమో దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు ప్రైవేట్ వ్యక్తిని ఖాకీలు నిందితుడిగా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్ ధ్వంసంలో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అని.. ఆయన ఆదేశాలతోనే ప్రణీత్ రావు హార్డ్ డిస్క్ ధ్వంసం చేసినట్లు విచారణలో బయటపడింది. ప్రభాకర్ రావు చెప్పిన నెంబర్లను ప్రణీత్ రావు టాపింగ్ చేసినట్లు బయటపడింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తర్వాత ప్రభాకర్ రావు అమెరికా వెళ్ళిపోయారు. దీంతో ప్రభాకర్ రావు కోసం ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.



## కాంగ్రెస్ పాలనలో మార్పు.. కనిపిస్తోంది

మోటర్లు కాలుతున్నాయ్, కరెంట్ రావడం లేదు

వడ్లు కొనే దిక్కులేదు.. ఉన్న పథకాల్లో కోతలు


ఐదు గ్యారెంటీల పేరుతో అబద్దాలు ప్రచారం

రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం మొదలయ్యింది

మళ్లీ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు

మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత హరీష్‌రావు





హైదరాబాద్,మే4: కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది.

మిగతా 2లో..

## బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్

**పార్టీకి రాజీనామా చేసిన రాపోలు ఆనందభాస్కర్**

హైదరాబాద్‌ను యూటిచేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ



న్యూఢిల్లీ,మే4: ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ రాజీనామా చేశారు. రాజీనామాను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపించారు. రాపోలు ఆనంద భాస్కర్‌తో పాటు మెదక్ జిల్లా సీనియర్ నేత

మిగతా 12లో..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే

మోత్కుపల్లి నర్సింహులు భావోద్వేగం

ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్ష



హైదరాబాద్,మే4: పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోవడంపై మాదిగలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రశ్నించే గొంతుక కావాలి!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఉంటుంది..ఓటుకు విలువా ఉంటుంది. అందుకే భారత ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ మరేదేనికి లేదు. ఓటుకు విలువ ఉందికాబట్టే రాజకీయ పార్టీలు, నేతలు మనచుట్టూ తిరుగుతున్నారు. దీనినిబట్టి మన ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మనం వేసే ఓటు దేశాన్ని కాపాడగలదు..దేశాన్ని బలోపేతం చేయగలదు. మన రాతను మార్చగలదు...కాబట్టి ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ సిద్దంగా ఉండాలి. నాకెందుకు లే అన్న నిర్లిప్తత నుంచి మనమంతా బయట పడాలి. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయకుండా నిర్లిప్తత పాటించడం, పోలింగ్ కేంద్రాలకు వెళ్లక పోవడం అన్నది నేరంగానే చూడాలి. బాధ్యతారహిత చర్యగా చూడాలి. మనం వేసే ప్రతి ఓటు దేశహితం కోరేదని గుర్తించాలి. అందుకే ఓటును ఆచితూచి, ఆలోచించి అర్హులైన వారికే వేయాలి. మనకెవ్వరూ నచ్చలేదని నిర్లక్ష్యంగా ఉండరాదు. మనకు ఉన్న ఎన్నికల వ్యవస్థ బహుశా ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. ప్రజాస్వామ్య దేశాల చరిత్రలో ఎన్నికలు ప్రాముఖ్యత గల ఘట్టం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. అది స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాలను సాధించే ఏకైక ప్రభుత్వ రూపం కాబట్టి చాలా విలువైనది. ఇవన్నీ మంచి సమాజానికి చాలా ముఖ్యం. ప్రజలను, ఒక వ్యక్తి నిరంకుశత్వం కంటే కూడా రాజ్యాంగమే పాలిస్తుంది. పౌరులుగా, మానవులుగా మన హోదాను ప్రాథమిక హక్కులు రక్షిస్తాయి. అదే సందర్భంలో రాజకీయా నేతలకు అధికారాన్ని కూడా కట్టబెడతాయి. ఓ మంచి వ్యక్తి చేతిలో ప్రజాస్వామ్యం ఉంటే అది మరింత బలపడుతుంది. లేదంటే ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యం అధికారం కోసం ఎన్నికల్లో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలతో పాటు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు గతంలో పాలించిన పాలకులు మంచిచెడులను విశ్లేషించి మనమంతా ఓటేయాలి. తప్పకుండా ఓటేయాలి. మన పక్కన ఉండేవారిని ఓటేసేలా చేయాలి. 2024 ఎన్నికల షెడ్యూల్ లో ఇప్పటికే రెండు దఫాల ఎన్నికలు ముగిసాయి. కొందరు ఓటు వినియోగించుకోగా, కొందరు ఇంకా వినియోగించుకోవాల్సి ఉంది. ప్రజాస్వామిక మూల స్తంభాలు బలపడాలంటే..మన సమాజంలో మనం బలంగా ఉండాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని గుర్తించాలి. ప్రజలు ఎవరు ఆదరించారు... ఎవరు నిర్లక్ష్యం చేశారు..ఎవరు చిత్తశుద్ధిగా పనిచేశారన్నదే ప్రాతిపదికగా మనం ఓటును వినియోగించు కోవాలి. ఇప్పుడు మనకు కేవలం ఓటు హక్కు మాత్రమే ఉంది. రాజకీయ ప్రసంగాలతో మోసపోకుండా, ఆచరణల్లో నిజాయితీని ప్రదర్శించిన పార్టీలనే ఎన్నుకునేందుకు మనం ఓటును ఉపయోగించుకుంటే అది ఒకశక్తిగా పనిచేస్తుంది. అందుకే పేదలపేరు చెప్పి అధికారం అనుభవించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఖజానాను గుల్లచేసేవారిపట్లా అప్రమత్తంగా ఉండాలి. ఇబ్బడిముబ్బడిగా ప్పులు వేస్తూ పోయే పాలకుల పట్లా మనం అప్రమమత్తగా ఉండాలి. మనం వేసే ఓటు మనకూ బాణంలా గుచ్చుకుఓకుండా చూసుకోవాలి. పేదలు పేదలుగానే ఉన్నారు. పేదరికం, పేదల పేర్లు చెప్పి ఇంకెంతకాలం మనం జీవితాలు గడపాలి. పాలకుల నిర్ణయాలకు మనమెందుకు బలికావాలి. వారి విలాసాలకు మనమెందుకు కారణం కావాలి. మనోటుతో మన కంట్లో పొడిచే నాయకులు మనకెందుకో ఆలోచించాలి. చాలామంది భారతీయులు ఇంకా పేదరికం నుండి బయటపడనే లేదు. పాలకుల విధానాల కారణంగానే వీరంతా పేదరికం అనుభవిస్తున్నారు. ఎనభై మూడు కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశామని ప్రధానమంత్రి చెబుతున్నారు. నిజానికి వీరంతా ఇంకా ఎ ందుకు పేదరికంలో మగ్గుతున్నారో ఎందుకు గుర్తించడం లేదు. తినడానికి తిండిని సంపాదించుకోలేని స్థితిలో ఇంకా వారు ఎందుకు ఉన్నారని ఆరా ఎందుకు తీయడం లేదు. ఇంకా దేశంలో పేదరికానికి, అనారోగ్యానికి కారణాలు ఆహారమే. అన్నపూర్ణలాంటి మనదేశంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించింది. పాలకులకు దూరదృష్టి కొరవడింది. పేదలపేరు చెప్పి ఇంకెంతో కాలం మనం రాజకీయాలు నెరపడం మానుకోవాలి. కార్పోరేట్లకు ఊడిగం చేసే విధానాలు పోవాలి. ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికేలా, సొంతకాళ్లపై నిలబడేలా, సొంతంగా ఓ ఇల్లు కట్టుకునేలా విధానాలు ఎందుకు రావడం లేదు. ఇవన్నీ మనం వేసుకోవాల్సిన ప్రశ్నలు. పన్నుల హేతుబద్దీకరణ ఉండాలి. పేదలకు పెద్దలకు ఒకే తరహా పన్నులు సరికాదు. జీవించే హక్కు, బతికే హక్కు రాజకీయ నాయకుల భిక్ష కాదని గుర్తించాలి. పన్నులను తమ స్వంత విజయాలను ప్రచారం చేసుకోవడం కోసం కాక ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలి. పన్నుల వాటా పేదలకు చెందాలి. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న సామాజిక ప్రజాస్వామ్యం కోసం మనమంతా నిలబడాలి.మనమంతా ఈ దేశంలో నివసిస్తున్నాం, దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాం, జాతీయ జెండాకు వందనం చేస్తున్నాం. అవే చట్టాలకు లోబడి ఉంటున్నాం. కాబట్టి హక్కులు ఉండాల్సిందే. అడగాల్సిన అవకాశం ఉండాల్సిందే. నేతలను నిలదీసే ధైర్యం కూడా ఉండాల్సిందే. అందుకే మనమంతా నిఖార్సయిన వారినే ఎన్నుకోవాలి. ఐదేళ్ల పాటు అధికారమనే ముసుగులో ఉండేవారిని దూరం పెట్టాలి. అందుకు మనమంతా ఓటేయాలి. అది మన కర్తవ్యం కావాలి. ప్రశ్నించే గొంతుకగా మనమే నిలబడాలి.

## ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

## మద్యనిషేధం హామీ ఏమయ్యింది ?

### మద్యనిషేధం తరవాతే ఓట్లడుగానన్నారే సిఎం జగన్‌కు మరోఆరు షర్మి లేఖ

అమరావతి,మే4 : 'నవ సందేహాలు' పేరుతో సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరో లేఖ రాశారు. 'మీరు ప్రకటన చేసినట్లు మద్య నిషేధం హామీ ఎక్కడికి పోయింది. పాక్షికంగానైనా అమలవుతోందా? మూడు దశల్లో అమలు చేస్తామన్నారు. నిషేధం తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతామన్నారు. మద్యం అమ్మకాలతో ఆదాయాన్ని రూ.30 వేల కోట్లకు పెంచుకున్నారు. గతంలో మద్యంపై ఆదాయం.. ప్రజల రక్తమాంసాలపై వ్యాపారమన్నారు.. మరి మీరేం చేశారు? కనీవినీ ఎరగని బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా రూ.11 వేల కోట్లు రుణాలెందుకు? డ్రగ్స్ పట్టుబడుతున్న రాష్ట్రాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఎందుకుంది.

20.19 లక్షల మంది డ్రగ్స్‌కు అలవాలటుపడటం మీ వైఫల్యం కాదా?' అని షర్మిల లేఖలో ప్రశ్నించారు. జగన్ హామీలన్నీ ఫ్యాన్ గాలికి కొట్టుకుపోయాయని షర్మిల ఎద్దేవా చేశారు. ఐదేళ్లుగా వైకాపా ముఖ్యులంతా ఓ ముఠాగా ఏర్పడి అధికారాన్ని అక్రమాల కోసం వినియోగించారని విమర్శించారు. కడప అభివృద్ధిని విస్మరించి, కనీసం తాగునీటిని కూడా ఇవ్వని వైకాపా నాయకులకు ఓటెందుకు వేయాలో ప్రజలు ఆలోచించాలని కోరారు. అంజాద్ బాషా, మల్లికార్జున్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి అందరూ దోపిడీదారులే. కడపలో వైకాపా చేసిన అభివృద్ధి శూన్యం. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదు. రాజధాని లేదు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడంలేదు. న్యాయం కోసం వైఎస్ వివేకానంద రెడ్డి ఆత్మ ఘోషిస్తోంది. చట్టసభలకు నిందితులు రావొద్దనే నేను పోటీ చేస్తున్నా. కడప ఎంపీగా నన్ను గెలిపించాలని కోరుతున్నా. ఎంపీగా రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కావాలో.. వివేకాను హత్య చేయించిన అవినాష్‌రెడ్డి కావాలో నిర్ణయించు కోవాల్సిన సమయం వచ్చింది' అని షర్మిల అన్నారు.

కాంగ్రెస్ పాలనలో మార్పు..

## కనిపిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్‌ఎస్‌కు ఎక్కువ సీట్లు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. 'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు.

రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ భాషను ప్రజలు ఆమోదించడం లేదు. యువతకు, భవిష్యత్ తరానికి రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు?. కేసీఆర్ చేసినవాటికి వ్యతిరేకంగా చేయడమే రేవంత్ ఉద్దేశం. కొత్త జిల్లాలను తీసేస్తామని రేంత్ అంటున్నరు. కొత్త జిల్లాల వల్ల పరిపాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రోజూ ప్రజలను కలుస్తానని చెప్పిన సీఎం.. మొదటి రోజు తప్ప మళ్లి కనిపించలేదు. 3.50 లక్షల దరఖాస్తులు వస్తే ఎన్ని పరిష్కరించారో చెప్పలేదన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది. పార్టీలు మారినవారిని రాళ్లతో కొట్టాలన్న రేవంత్ ఇప్పుడు చేస్తున్నదేంటి?. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ, బీఆర్‌ఎస్ నుంచి చేర్చుకున్న ఎమ్మెల్యేలున్న వేదికపైనే మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి. తెలంగాణలోని ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టుని కేంద్రం ఏపీలో కలిపింది. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే కాంగ్రెస్ మద్దతిచ్చింది. దానిని బీఆర్‌ఎస్ వ్యతిరేకించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కుట్ర చేస్తున్నారు. పార్లమెంటులో బీఆర్‌ఎస్ ఎంపీలుంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారు. వడ్లు కొనడం




చేతగాని బీజేపీ తెలంగాణలో ఓట్లు ఎలా అడుగుతుంది?. నూకలు బుక్కమన్న ఆ పార్టీకి తెలంగాణ రైతులు ఎందుకు ఓటు వేయాలి. బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని ఓట్లు అడుగుతున్నది. బీజేపీ పాలనలో అదానీ ప్రపంచ కుబేరుడయ్యాడు. కేసీఆర్ కంటే ధార్మికుడు, భక్తుడు బీజేపీలో ఎవరూ లేరు. గతంలో దేవాలయాల నిధులు ఇతర అవసరాలకు వాడేవారు. కానీ, దేవాలయాలకు ప్రభుత్వ నిధులు ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని ముఖ్యమంత్రి చెప్పవచ్చా. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. నిర్మాణరంగంపై ఆధారపడిన లక్షల మంది రోడ్డునపడ్డారు. రేవంత్ బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. పార్టీ మార్పు విషయమై బీజేపీ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. మోదీ ఆశీర్వాదం కావాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. 8 సీట్లలో బీజేపీ గెలుపునకు రేవంత్ సహకరిస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి. బీజేపీతో కలిస్తే జోడీ.. లేకుంటే ఈడీ. అక్రమ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు. ÷ుస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బీఆర్‌ఎస్ సెక్యులర్ పార్టీ. మైనార్టీలకు అండగా ఉంటుంది. కేంద్రంలో ఈసారి వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ఎక్కువమంది బీఆర్‌ఎస్ ఎంపీలుంటేనే తెలంగాణ కోసం కొట్లాడతారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినవాళ్లను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. తాము అత్యధిక సీట్లు గెలుస్తున్నాం.. మాకు ఆ విశ్వాసం ఉంది. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసింది. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మేనిఫెస్టోలో మాట కూడా లేదు' అని హరీశ్ రావు అన్నారు.

## రాహుల్ యువరాజు అయితే మోడీ చక్రవరి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు. నా సోదరుడిని ఆయన షెహజాదా అని పిలుస్తారు. నా సోదరుడు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలను కలుసుకున్నారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మరోవైపు, మన చక్రవర్తి నరేంద్ర మోదీ రాజభవనాల్లో ఉంటారు. నిస్సహాయ రైతులు, మహిళల అవస్థలు ఆయనకు ఏ విధంగా అర్థమవుతాయి? అధికారం ఆయన చుట్టూ ఉంది. ఆయన చుట్టూ ఉండే వాళ్లు ఆయనను చూసి భయపడిపోతుంటారు. ఎవరూ ఆయనకు ఒక్క మాట కూడా చెప్పలేరు. ఎవరైనా ఒకవేళ తన గొంతు వినిపించాలనకున్నా వారి గొంతు అణగదొక్కేస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. ప్రధానమంత్రి బడా వ్యక్తుల గురించే పట్టించుకుంటారు కానీ సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కర లేదని ప్రియాంక విమర్శించారు. గుజరాత్ ప్రజలు మోదీని గౌరవించి ఆయనకు అధికారం కట్టబెట్టారని, కానీ ఆయన బడా వ్యక్తుల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. మోదీ కనీసం ఒక్క రైతునైనా కలుసు కోవడం మీరు ఎప్పుడైనా చూశారా? వారిని కలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఎన్నికలు ముంచుకొచ్చి. తమకు ఓట్లు రావని తెలుసుకున్న తర్వాత ప్రధాని మోదీ చట్టాలను మారుస్తామంటున్నారని ఆక్షేపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కోరుకుంటోందని ప్రియాంక ఆరోపించారు.

'ప్రజలకు రాజ్యాంగ హక్కులు ప్రసాదించింది. అన్నింటికంటే పెద్ద హక్కు ఓటు హక్కు. రిజర్వేషన్ హక్కుతో పాటు ప్రశ్నించే హక్కు, ఆందోళన చేసే హక్కు దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించింది. అందువల్లే రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇది కచ్చితంగా ప్రజల హక్కులను ఊడలాక్కోవడమే అవుతుంది' అని ప్రియాంక విమర్శించారు. ప్రపంచంలోనే విలక్షణ వ్యక్తిత్వం కలిగిన మహాత్మాగాంధీ ఈ గుజరాత్ గడ్డపైనే పుట్టారని, సర్దార్ పటేల్, వీర్ రాంచోడ్ రబ్రి కూడా ఇక్కడే జన్మించారని గుర్తు చేశారు. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం కోసం ఎందరో గొప్ప వ్యక్తులు పోరాటం చేశారని, దేశ విముక్తి తర్వాత రాజ్యాంగాన్ని ప్రసాదించారని, రాజ్యాంగం గొప్పతనాన్ని అందరూ గుర్తించాలని కోరారు.

## పూరీ కాంగ్రెస్ అభ్యర్థి సుచరిత పోటీకి దూరం

### ఎన్నికల ఖర్చు బరించలేనంటూ వెల్లడి

భువనేశ్వర్,మే4: ఒడిశాలోని పూరీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ జర్నలిస్టు సుచరితా మొహంతి ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద డబ్బుల్లేవని, నిధులు సమకూర్చడానికి పార్టీ నిరాకరించిందని తెలియచేస్తూ పార్టీ టికెట్‌ను వాపసు చేశారు. నిధులు సమకూర్చడానికి పార్టీ నిరాకరించడంతో పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో తన ప్రచారానికి గట్టి దెబ్బ తగిలిందని శుక్రవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌కు పంపిన మెయిల్‌లో కాంగ్రెస్ మాజీ ఎంపి బ్రజమోహన్ మొహంతి కుమార్తె అయిన సుచరిత తెలిపారు. సొంత వనరులతోనే ఎన్నికల్లో పోటీ చేయాలని ఎఐసిసి ఒడిశా ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ నిర్దంద్వంగా తెలిపారని ఆమె ఆరోపించారు. పదేళ్ల క్రితం రాజకీయాలలోకి ప్రవేశించిన తాను జీతం పైన ఆధారపడి పనిచేసిన జర్నలిస్టునని ఆమె తన మెయిల్‌లో తెలిపారు. ప్రగతిశీల రాజకీయాల కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనకు ప్రచారం నిమిత్తం విరాళాలు అందచేయాలని ప్రజలను కూడా కోరానని, అయితే ఇది సత్ఫలితాలు ఇవ్వలేదని ఆమె చెప్పారు.అప్పటికీ ఎన్నికల ప్రచార ఖర్చును బాగా తగ్గించానని ఆమె చెప్పారు. సొంతంగా నిధులు సమకూర్చడం సాధ్యం కాకపోవడంతో నిధుల కోసం పార్టీ కేంద్ర నాయకత్వంతోసహా సీనియర్ నాయకులందరినీ కలిశానని ఆమె తెలిపారు. పూరీలో గెలిచే అవకాశం ఉన్న తనకు ప్రచారం చేయడానికి నిధులు లేకపోవడమే తీరని లోటని ఆమె పేర్కొన్నారు. పార్టీ నుంచి నిధులు లేకుండా ఎన్నికల ప్రచారం కొనసాగించడం తనకు అసాధ్యమని, ఈ కారణంగా పూరీ లోక్‌సభ నియోజకవర్గ టికెట్‌ను వాపసు చేస్తున్నానని ఆమె తన మెయిల్‌లో ప్రకటించారు. ఏదేమైనా తాను కాంగ్రెస్ కార్యకర్తగానే కొనసాగుతానని, తన నాయకుడు ఎప్పటికీ రాహుల్ గాంధీయేనని సుచరిత స్పష్టం చేశారు. పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా, బిజెడి అభ్యర్థిగా ముంబై మాజీ పోలీసు కమిషనర్ అరూప్ పట్నాయక్ పోటీ చేస్తున్నారు.

## అర్వీందర్ సింగ్ కొత్త ట్విస్ట్

### అనుచరులతో కలసి బిజెపిలో చేరిక

న్యూఢిల్లీ,మే4: కాంగ్రెస్ ఢిల్లీ విభాగం అధ్యక్ష పదవికి గత వారంలో రాజీనామా చేసిన అర్వీందర్ సింగ్ కొత్త ట్విస్ట్ ఇచ్చాడు. పార్టీ పదవికి రాజీనామా చేశానే కానీ పార్టీకి కాదంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సమయంలో చెప్పిన ఆయన శనివారంనాడు మరో నలుగురు కాంగ్రెస్ నేతలతో కలిసి భారతీయ జనతా పార్టీ లో చేరారు. బీజేపీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి హర్దీద్ సింగ్ పూరీ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు రాజ్ కుమార్ చౌహాన్, నసీబ్ సింగ్, నీరజ్ బసోయ, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అమిత్ మల్లిక్ బీజేపీలో చేరారు. 'ఇండియా' కూటమిలో భాగంగా ఆప్‌తో కాంగ్రెస్ సీట్లు పంచుకోవడంపై అసంతృప్తి ప్రకటిస్తూ లవ్లీ గతవారంలో తన పదవికి రాజీనామా చేశారు. ఈశాన్య ఢిల్లీ నుంచి కన్హయ్య కుమార్, వాయవ్య ఢిల్లీ నుంచి ఉదిత్ రాజ్ అభ్యర్థిత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. వారు పూర్తిగా ఢిల్లీకి అపరిచితులని. టిక్కెట్ కోసం తాను రాజీనామా చేయలేదని లవ్లీ అప్పట్లో వివరణ ఇచ్చారు. తాను పార్టీ పదవికే కానీ, పార్టీకి రాజీనామా చేయలేదన్నారు. కాగా, బీజేపీలో చేరిన అనంతరం అర్వీందర్ సింగ్ లవ్లీ మాట్లాడుతూ, ఢిల్లీ కాంగ్రెస్ పదవికి రాజీనామా చేసిన అనంతరం సన్నిహితులు, వందలాది కాంగ్రెస్ కార్యకర్తలను కలిసినట్టు చెప్పారు. ఇంటికే పరిమితం కాకుండా దేశం కోసం, ఢిల్లీ ప్రజల కోసం పోరాటం సాగించాలని వారంతా తనను కోరినట్టు తెలిపారు. తనతో పాటు ఐదుగురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరారని, గత ఐదేళ్లుగా ఢిల్లీలో నెలకొన్న పరిస్థితులను మెరుగుపరచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.




## ఎన్నికలు ముగిసాక మెట్రో విస్తరణపై డిపిఆర్

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రారంభమైన 2017 నవంబర్ 28 నుంచి ఈనెల 2 వరకు 54 కోట్ల మంది ప్రయాణించారని, తద్వారా వివిధ వాహనాల్లో 14.05 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేశామని చెప్పారు. గత ఫిబ్రవరి 2 వరకు



50 కోట్ల మంది ప్రయాణికుల మైలురాయి చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఉత్సవాలు నిర్వహించారు. తరచుగా మెట్రోలో ప్రయాణించే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 'గ్రీన్ మైల్ రాయల్టీ క్లబ్'ను ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో నడిచే ఏకైక మెట్రో రైలు హైదరాబాద్‌లో మాత్రమే ఉందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలను కలుపుతూ మెట్రోను నడపాలని సీఎం సూచించారని, ఆ మేరకు మెట్రోను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబపార్టీ

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది



ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్‌ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. 'చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా' అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

**CHANGE OF NAME**

I, **LIYAQAT HUSSAIN S/O SHAIK HYDER (Old name)** born on 01-07-1952 at Adilabad Earlier was holding Passport No.J5069578, DT: 09-05-2011 hereby changing my name and henceforth in future I would be known as **LIAQUATH HUSSAIN S/O SHAIK HYDER (new name)** R/o H.No. 1-4-443 Masoodnagar, Adilabad-504001 Telangana.

**DECLARANT.**
**LIAQUATH HUSSAIN**
**S/O SHAIK HYDER**

**Place : Adilabad**
**Date : 06-05-2024**

**FORMAT C-1**

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the Commissioner's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in Contempt petition C. No. 2192 of 2018 in WP (C) 536 of 2011)

Name & Address of Candidate: **GATLA YUGENDER**
H.No. 2-161, PS: Hasanparthy, Hanamkonda

Name of Political Party: **Aadhaar**

Name of Election: Parliament 2024

Name of the Constituency: Nizamabad parliament

I, **Gatla Yugender** (Name of the candidate), a candidate for the above mentioned election, delcare for public information the following details about my Criminal and Antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No. Dated | Status of Case | Section(S) of Acts concerned and brief description of Offence(S) |
|---|---|---|---|---|
| a) | FIR No. with name and address of the Police Station concerned | CR No. 133/2020 Hansanparthy Police Station | Not Applicable | Not Applicable |

**Cases of Conviction:**

i) I declare that I have not been convicted for any criminal offence (Tick the alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE against alternative)

## కార్మికుల పని వేళలు మార్చాలి


రామకృష్ణాపూర్, మే 03, (ప్రజాజ్యోతి):
ఆర్కేపి సిహెచ్పి నందు ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కార్మికుల పని వేళలు మార్చాలని సిహెచ్పి డీజీఎం కు శనివారం వినతిపత్రం అందించడం జరిగింది.




సింగరేణి వ్యాప్తంగా ఎండలు ఎక్కువగా ఉండి వేడిగాలులతో తట్టుకోలేక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ రూమ్ లో అందుబాటులో ఉంచాలని అన్నారు. ఓసి, సిహెచ్పిలలో బొగ్గు ఉండే ప్రదేశలలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది కనుక కార్మికుల పని వేళలు మార్చాలని, 50 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదు అయితే కార్మికులకు లే ఆఫ్ ప్రకటించి వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని యాజమాన్యానికి మెమోరండం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, దూత భాస్కర్, చంద్రు, కిషోర్ కుమార్, నరేంద్ర, ప్రజ్యోత్, మల్లమ్మ, రజిత, పద్మ, రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, మాసు తిరుపతి, జై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పనిభారం దించేసుకుంటున్నారు

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన రెవిన్యూ అధికారుల అలసత్వం
- అతి తెలివి ప్రదర్శిస్తూ రిజిస్ట్రేషన్ల నిలిపివేత
- కార్యాలయాల చుట్టూ తిరిగి అవస్థలు పడుతున్న ప్రజలు




ప్రజాజ్యోతి మే 03(చెన్నూరు)
పనిభారం తగ్గించుకోవడానికి రెవిన్యూ అధికారులు అతి తెలివి ప్రదర్శిస్తున్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నూరు, కోటపల్లి మండలాల తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ గ్రూప్ పేరుతో మీ సేవ నిర్వాహకులతో ఓ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి స్లాట్ బుకింగ్ నిలిపివేయాలంటూ హుకుం జారీ చేయగా, పలువురు మీ సేవ నిర్వాహకులు వీరి వ్యవహారానికి సంబంధించిన పలు పోస్టులను బహిర్గతం చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్లకు తీరిక లేని పక్షంలో రిజిస్ట్రేషన్ భాధ్యతలు డిప్యూటీ తహసీల్దార్లకు అప్పగించాల్సి ఉన్నప్పటికీ, వారి పనిభారం తగ్గించుకోవడానికి రిజిస్ట్రేషన్లు నిలిపి వేయడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా వీరి వ్యవహారం తెలియని అమాయక ప్రజలు మండుటెండలో చెప్పులు అరిగేలా తిరిగి అవస్థలు పడుతున్నారని సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా తహసీల్దార్లు వారి తీరు మార్చుకొని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ యధావిధిగా సాగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బాల్య వివాహాలు పై అవగాహన కార్యక్రమం

నేరడిగొండ మే 4 (ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలోని భవిత మండలమహిళా సమైక్య కార్యాలయంలోని సమావేశ మందిరంలో బాల్య వివాహల నిషేధ చట్టంపై, ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు గడ్డం నిఖిల్ రెడ్డి మహిళా సాధికారత కేంద్రం ఐసిడిఎస్ ఆదిలాబాద్



ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు, 2006 బాల్య వివాహ నిషేధ చట్టం గురించి మహిళా సాధికారత హెల్ప్ లైన్ నంబర్స్ ఏ విధంగా పనిచేస్తాయో 100, 1098,181, హెల్ప్ లైన్ నెంబర్లు ఎలా ఉపయోగించాలో వివరించడం జరిగిందని 18 సంవత్సరాలు వయసు వయోపరిమితి నిండనిదే పెళ్లి చేస్తే ఆరోగ్య మానసిక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని బాల్య వివాహలని అరికట్టాలని అవగాహన కల్పించడం జరిగింది,
ఈ అవగాహన కార్యక్రమానికి చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ లింగమయ్య, డీకే శివాజీ బ్లాక్ కోఆర్డినేటర్ ఐసిడిఎస్, మోహన్ రాథోడ్ పోలీస్ కానిస్టేబుల్, నరేష్ హెల్త్ డిపార్ట్మెంట్, మహిళా సమైక్య సీసీలు అంగన్వాడీ టీచర్లు కిశోర బాలికలు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

## కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంటే నే అభివృద్ధి

నిర్మల్ మే 4 (ప్రజా జ్యోతి)
కు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం
ఉపాధి హామి పనుల వద్దకు చేరుకుని కమలంపువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్య ర్థించారు. నిర్మల్ మండలం చిట్యాల గ్రామంలో స్థానిక ఎ మ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి ఎం పి అభ్యర్థి గోడం నగేష్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ మాట్లాడు తూ గ్రామ పరిధిలో జరుగుతు న్న ఉపాధి హామీ పనుల వద్దకు చేరుకుని కమలంపువ్వు గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ఎమ్మెల్యే ఏలేటి మహే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఏవిధంగా ఆశీర్వదించి అసెం బ్లీ కి పంపారో అదే విధంగా గోడం నగేష్ ని పార్లమెంట్ కు పంపడమే ధ్యేయంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరన్ రెడ్డి, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, నాయకులు సత్యనారా యణ గౌడ్, బీజేపీ పార్టీ జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు సీనియర్ నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.



## లోక్సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగనున్న ఎన్నికల నిర్వహణలో ఈ.వి.ఎం. కమీషనింగ్ ప్రక్రియ పకడ్బంధీగా ..

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

బెల్లంపల్లి మే 4 ప్రజా జ్యోతి
లోక్సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగనున్న ఎన్నికల నిర్వహణలో ఈ.వి.ఎం. కమీషనింగ్ ప్రక్రియ పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద 003-బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ.వి.ఎం. కమీషనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరుగనున్న లోక్సభ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బంధీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్ కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్లను అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ర్యాండమైజేషన్ చేయడం జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నందున ఈ.సి.ఐ.ఎల్. కంపెనీ నుండి 1 వేయి 800 అదనపు బ్యాలెట్ యూనిట్లు రాగా ప్రథమ స్థాయి పరిశీలన పూర్తి చేసి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గానికి 575, 003-బెల్లంపల్లి (ఎస్.సి.) నియోజకవర్గానికి 575, 004-మంచిర్యాల నియోజకవర్గానికి 726 కేటాయించడం జరిగిందని, ఆయా సెగ్మెంట్లకు



కేటాయించిన ప్రకారంగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు మధ్య తరలించి స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచి 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రకారం అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఈ.వి.ఎం.ల తరలింపు, భద్రపర్చడం, పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూమ్లను తరలించి భద్రపరిచే ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రమేయం ఉంటుందని తెలిపారు.
బెల్లంపల్లి తహశిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్లో భాగంగా ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని 003-బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్తో కలిసి సందర్శించి పోస్టల్ బ్యాలెట్ తీరును పరిశీలించారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం-12 ద్వారా



దరఖాస్తు చేసుకోగా భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అవకాశం కల్పించడం జరిగిందని, అర్హులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు ఎస్.ఎం.ఎస్. ద్వారా అందుతాయని, ఈ నెల 8వ తేదీ వరకు ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఫారం-13ఎ-డిక్లరేషన్, 13బి-బ్యాలెట్ పేపర్, 13సి-బ్యాలెట్ కవర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవడం జరుగుతుందని, 13ఎ, 13బి వరుస సంఖ్యలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తహశిల్దార్ కె.వై.ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ పరిశీలించి న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో మే 4, (ప్రజా జ్యోతి)
శుక్రవారం నుండి ప్రారంభమైన హెూమ్ ఓటింగ్ ప్రక్రియ లో భా గంగా శనివారం జి.ఎస్. ఎస్టేట్ లోని ఓ గృహం లో వయో





వృద్ధురాలు ఆకుల పార్వతమ్మ హెూం ఓటింగ్ వినియోగించు కున్న తీరును జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా దగ్గరుండి పరిశీలించారు. ఇంటి నుంచి ఓటు సేకరించే (ఓట్ ఫ్రమ్ హెూ మ్) ప్రక్రియను అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పకడ్బందీగా నిర్వహి స్తున్నామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల బృందాలు ఆయా రూ ట్ల వారీగా తమకు నిర్దేశించిన ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి వారి ఓ టును సేకరించారని తెలిపారు.
పోలింగ్ కేంద్రాలకు వెళ్లే అవస రం లేకుండా, ఇంటి వద్ద నుండే ఓటు వేసేలా ఎన్నికల సంఘం హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం వల్ల సీనియర్ సిటిజన్లు, దివ్యంగుల కు ఎంతో వెసులుబాటు లభిం చిందని, ఇళ్ల వద్దనే వారు ఓటు హక్కును వినియోగించు కుం టున్నారని కలెక్టర్ తెలిపారు. హెూమ్ ఓటింగ్ కోసం నియమిం చబడిన బృందాలు ఆయా రూ ట్లలో తిరుగుతూ, ఎన్నికల సం ఘం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియ ను నిర్వహిస్తున్నాయని, ఓటర్ల ఇళ్ల వద్దనే ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేసి, ఓటు గోప్యతకు ఏమాత్రం భంగం వాటిల్లకుం డా వీడియో చిత్రీకరణ లతో హెూమ్ ఓటింగ్ ప్రక్రియను జరిపి స్తున్నామని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఎమ్మార్వో, బిఎల్ ఓ, మైక్రో అబ్జర్వర్, తదితరు లు ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరి శీ లించిన ఎన్నికల అధికారి

ఆదిలాబాద్ బ్యూరో మే 4, (ప్రజా జ్యోతి)
ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జిల్లా ఎన్నికల



అధికారి రాజర్షి షా, జి ల్లా ఎస్పీ గౌస్ ఆలం పరిశీలిం చారు. ఎన్నికల విధుల్లో పా ల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదు పాయాన్ని వినియోగించు కు నేందుకు వీలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ ఎస్పీ తో కలిసి శనివా రం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓ టింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఓటింగ్ ప్రక్రియ పార దర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్ర త్తగా పరిశీలిస్తూ ఎన్నికల సం ఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా



పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని సూ చించారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితా లోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నా రు. ఎన్నికల విధుల్లో పాల్గొంటు న్న ఉద్యోగులు ఈ నెల 8 వర కు నిర్వహించు పోస్టల్ బ్యాలె ట్ ద్వారా ఓటు హక్కును సద్వి నియోగం చేసుకోవాలని తెలి పారు. ఏపిఓ ,ఒపిఓ,పిఓ, లకు వేరు వేరుగా ఏర్పాటు చేయ దం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధి కారు లు తదితరులు పాల్గొన్నా రు.

## ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జ్ మంత్రి ధనసరి సీతక్క, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ

నిర్మల్ మే 4 ( ప్రజా జ్యోతి )
కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెల 5 న పాల్గొన బోయే సభ స్థలాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క , డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ,వివిధ నాయకుల తో కలిసి పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ జిల్లా కేంద్రం కలెక్టరేట్ రోడ్ ప్రాంతంలో ఈ నెల 5వ తేదీన







కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే భారీ బహిరంగ సభ కు కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ హాజరుకానున్నారు.ప్రజలకి ఇబ్బందులు తలెత్తకుండా సభ ప్రాంగణంలో అన్ని రకాలుగా ఏర్పాట్లు చేపడుతామని, ప్రధానంగా జనం పెద్ద ఎత్తున రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా జరగబోయే సభ కు హాజరు కనున్నారని ట్రాఫిక్,మంచి నీరు,భారీ టెంట్స్ వంటివి పలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,టీపీసీసీ కార్యదర్శి సత్తు మల్లేష్ ,ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ , మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి , మాజీ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్,జిల్లా తాజా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్,పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను ,పూదరి అరవింద్,కొంతం గణేష్,పట్టణ ,మండల ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఓపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ మే 4 ( ప్రజా జ్యోతి )
నిర్మల్ ఉపాధి హామీ పనులలో అవినీతి జరగడానికి కారణమైన డిఆర్డిఓ విజయలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దరఖాస్తు ఇచ్చారు . ఉపాధి పథకంలో అవినీతి రాజ్యమేలుతుంది. కూలీలకు సరియైన సరియైన కూలీ డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సినటువంటి డిఆర్డిఓ కిందిస్థాయిలో అధికారులతో కుమ్మక్కై అవినీతిని ప్రోత్సహిస్తున్నారు . నిర్మల్ జిల్లా లో దాదాపు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కూలీల నుండి మెట్ల ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ,కలిసి వారానికి 100 రూపాయలు వసూలు చేస్తున్నారు. కారణం ఏమిటంటే కూలీలు సరిగా తవ్వడం లేదని చెప్పి అందుకే కూలి తక్కువగా వస్తుందని అవగాహన కల్పించి ఉపశమనాన్ని కలిగిస్తున్నారు . ఉపాధి హామీ సిబ్బందికి 100 చెల్లిస్తే సరియైన కూలి వస్తదని చెబుతున్నారు. అందువల్లనే వారానికి వంద రూపాయలు ఉపాధి హామీ అధికారులకు కూలీలు చెల్లిస్తున్నారు . కొంతమంది గ్రామాలలో నాయకులకు కొనసాగుతున్న వారు వాళ్ళ కుటుంబ సభ్యులు వారానికి 200 నుంచి 500 రూపాయలు చెల్లించి పనిచేయకుండానే కూలి పొందుతున్నారు. ఈ విషయాన్ని ఏ గ్రామంలోనైనా నిరూపించడానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్ధంగా ఉంది. గతంలోనే తర్లపాడు గ్రామంలో జరిగినటువంటి దాన్ని మేము వెల్లడించాం. అంటే రెండు సంవత్సరాలుగా కొనసాగుతుంటే అధికారులపై




కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకొని సరియైన పద్ధతిలో నడిపించాల్సినటువంటి అధికారి వాళ్ళను ప్రోత్సహిస్తుందని చెప్పి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆరోపిస్తుంది. వెంటనే కలెక్టర్ గారూ జోక్యం చేసుకొని గ్రామాలలో ఏ ఒక్క కూలి నుంచి వసూలు చేయకుండా రోజుకు 300 రూపాయల కూలీ లభించే విధంగా చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. డి ఆర్ డి ఓ గారు గ్రామాలలో పర్యటనలు బాగా చేస్తున్నారు. కానీ అవినీతిని అడ్డుకోవడంలో వైఫల్యం చెందారు. ఒకరకంగా అవినీతిని ప్రోత్సహిస్తున్నారని మేము తెలియజేస్తున్నాం. ఒక్క గ్రామంలో అవినీతి జరిగితే అక్కడ ఉన్న అధికారి తప్పు అదే జిల్లా మొత్తం అవినీతి జరిగితే జిల్లా అధికారి పొరపాటు. వెంటనే తమ వైఖరి మార్చుకొని ఉపాధి హామీ కూలీలకు అవినీతి లేకుండా రోజుకు 300 రూపాయలు కూలి ఇచ్చే విధంగా కొలతలు లేకుండా కూలి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పి డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, నిర్మల్ జిల్లా కమిటీ. దుర్గం నూతన్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి , డాకుర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు , చందుల సాయికిరణ్ జిల్లా కమిటీ సభ్యులు . పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన సిపిఎం

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) మే 04:
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ వాళ్లు కాంగ్రెస్ పార్టీకి శనివారం



రోజున మద్దతు తెలపడంతో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రెండు పార్టీలు కలిసి ఆడుతున్నటువంటి నాటకాలు కాబట్టి మతోన్మాద బిజెపిని బిజెపికి లోపాయి కారి మద్దతిస్తున్న బి.ఆర్.ఎస్ బిజెపిని ఓడించాలి.ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లురవి ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అన్నారు,వారితోపాటు మల్లు రవి తనయుడు మల్లు సిద్ధార్థ ఏ,వెంకటస్వామి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ,పరంజ్యోతి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్,భీమన్న సిఐటియు జిల్లా నాయకులు అలంపూర్ ఇస్మాయిల్ మాస్టర్ షే క్షావలి తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలను నట్టేట ముంచే పార్టీలను ఓడించండి

చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పేద ప్రజలను నట్టేట ముంచే పార్టీలను ఓడించండి అని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి పిల్పునిచ్చారు. శనివారం మహబూబ్






నగర్ పట్టణంలో చిరు వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి హాజరై ప్రసంగించారు. వంశీ మాట్లాడుతూ సంబడ జాతులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేసుకోవాలన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా గెలుపొందితే పేద ప్రజలు పురోగాభివృద్ధి సాధిస్తారని అయన ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో నియోజకవర్గంలో చిరు వ్యాపారుల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందే విధంగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు ఎన్ పి వెంకటేష్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు చంద్, ఉపాధ్యక్షులు వెంకటేష్, నాయకులు బాలరాజు, శివలీల, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడి మృతి



గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 04 :
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన రంగస్వామి (23) శనివారం లింగంబావి లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. బావిలో ఈత కొడుతుండగా నుదిటిపై బలమైన గాయమైది, రంగస్వామి నీటిలో మునిగిపోయాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది,ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని రంగస్వామిని బయటికి తీశారు.రంగస్వామి అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నీరు కంటి రాఘవేందర్ గౌడ్

కల్వకుర్తి, మే 4( ప్రజా జ్యోతి) :
త్వరలో జరుగునున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఒకటో వార్డు విద్య నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మూడోసారి కూడా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితాడని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్ గౌడ్, గంగాధర్ చారి, రాజు, సాగర్ ,శ్రీకాంత్, గణేష్, సాయి చరణ్ ,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహం స్థలం విషయంలో మంచి మనసుతో సహకరించిన ముగ్గురు వ్యక్తులు

ఎన్నో ఏండ్ల కళ నేటికీ సహకారమాయే

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 04:
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల



మండలం,గోపాల్దిన్నె గ్రామంలో ,ఎన్నో యేండ్ల కల ఇన్నాళ్ళకి సాకరమాయే ఎన్నో ఏండ్ల నుంచి అంబేద్కర్ విగ్రహం పెట్టాలని కలలు కనడంతో ఎవరు కూడా సహకరించకపోవడంతో అలాగే ఆగిపోవడం జరిగింది
అయితే. మనసున్న మహారాజులు ఒకే కుటుంబానికి చెందినటువంటి. వారు 1,కృష్ణారెడ్డి. 2,సర్వారెడ్డి. 3,బుచ్చిరెడ్డి.మరియు వారి యొక్క కుమారులు ప్రవీణ్ కుమార్ రవి కుమార్ (బుజ్జి) అనిల్ కుమార్ రెడ్డి, రాకేష్ రెడ్డి,వీరిని గ్రామ యూత్ వెళ్లి మాకు అంబేద్కర్ విగ్రహం పెట్టుకోవడానికి మీ యొక్క సహాయ సహకారం కావాలి అడగడంతో ఒకే మాటకే స్థలం ఇవ్వడం జరిగింది ఈ స్థలం ఇవ్వడంతో గ్రామ యూత్ మరియు గ్రామ ప్రజలు చాలా సంతోషిస్తూ వారి కుటుంబీకులకు



ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి మనసున్న వ్యక్తులు మా గ్రామంలో ఉండడంతో మాకు విగ్రహం స్థలం విషయంలో మంచి మనసు ఉన్నందుకు,మేము ఊహించుకోలేకపోయాం ఎందుకంటే మా గ్రామంలో ఇలాంటి వారు కూడా ఉన్నారా అని,ఏదేమైనా మంచి మనసుతో సహకరించినందుకు కుటుంబీకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాము. ఇలాంటి సహకారం ముందు ముందు కూడా ఇంకా మాకు తోడునీడగా ఉండాలని కుటుంబీకులను అభినందిస్తున్నటువంటి వారు. అంబేద్కర్ యూత్.సభ్యులు. పెద్దలు తదితరులు తెలిపారు.

## అభివృద్ధి కోసం ఆశీర్వదించండి :చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తనను గెలిపించాలని సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్



నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని స్టేడియం మైదానంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎపి జితేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ లతో కలిసి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మార్నింగ్ వాకర్స్ తో సమావేశమై చర్చించారు. అభివృద్ధిలో పాలమూరు ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి సాగునీరు అందించకుండా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రజలను మోసం చేసిన బిజెపి పార్టీ ని ఓడించాలని అయన పిలుపునిచ్చారు.తరాలుగా అభివృద్ధికి దూరమైన మన ప్రాంతం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి కేంద్రంగా పాలమూరు జిల్లాను రూపుదిద్దుకోవాలని ప్రయత్నిస్తుంటే బిజెపి,బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభాసుపాలు చేసి అసత్య ఆరోపణలు చేస్తూ అభివృద్ధికి మోకాలడ్డు పెట్టి ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ ఢిల్లీలో వంశీ ఇద్దరు కలిసి మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి తనను భారీ మెజారిటీ తో



గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ అధికారులు కృషి చేయాలి

జడ్చర్ల మే 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )
పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా పోలీస్ అధికారులు మరియు ఇతర సిబ్బంది కృషి చేయాలని అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు




టీషేవాంగ్ గ్యచ్ఛో భూటియా, జిల్లా కలెక్టర్ గూగులోతు రవి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శని వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్ఐ మరియు పై స్థాయి అధికారులకు ఎన్నికల సందర్భంగా నిర్వహించవలసిన విధుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎన్నికల రోజు చేయవలసిన విధులను వివరించారు.
డ్యూటీకి సక్రమమైన యూనిఫాంలో సరైన సమయంలో రావడం, ఓటర్లు అందరితో మర్యాదగా ప్రవర్తించడం పోలింగ్ బూత్ లోని ప్రసిడింగ్ ఆఫీసర్ అన్ని విషయాలు నిర్ణయించే వ్యక్తి అతని సలహా మేరకు నడుచుకోవడం క్యూ ఏర్పాట్లు సరిగ్గా నిర్వహించడం, మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ఫైర్ స్టేషన్ లోని సీనియర్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లు తీసుకొని పెట్టుకోవడం స్ట్రైకింగ్ ఫోర్స్ స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది తెలుసుకోవాలి వారితో సమాచార సంబంధాలను కలిగి ఉండడం ఓటర్లను గుంపులు గుంపులుగా రావడానికి అనుమతి ఇవ్వకూడదు, పోలింగ్ స్టేషన్ల వద్ద ఎన్నికల ప్రచారం చేయకూడదు పోలింగ్ సిబ్బంది ఓటర్లు మరియు పోలింగ్ ఏజెంట్లకు మర్యాదపూర్వకంగా ఉండడం సహకరించడం ప్రిసైడింగ్ అధికారి యొక్క అధికారాన్ని సమర్థించడం మరియు అతని ఆదేశాలను పాటించడం గుర్తుంచుకోవాలన్నారు. ఓటింగ్ కోసం గుంపులో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం ఇవ్వడం ఏదైనా హింస లేదా తీవ్రవాద కార్యకర్తలకు వెంటనే అడ్డుకట్ట వేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ బూత్ కు యొక్క సరైన రక్షణ ఏర్పాటు చేయాలని ఓటింగ్ కోసం క్యూ లైన్ ను కచ్చితంగా నియంత్రించాలి మరియు పోలింగ్ బూత్ నుండి దూరంగా ఉండాలి విధుల్లో ఉన్న సిబ్బంది పూర్తి మానసిక మరియు శారీరక ప్రమాదంతో విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అవినీతి పద్ధతులను గుర్తించడానికి పోలీస్ స్టేషన్ వద్ద జాగ్రత్తగా ఉండాలి మరియు అలాంటి విషయం గమనించినట్లయితే మీ సీనియర్ అధికారి ద్వారా డి ఈ ఓ లేక ఆర్వో సెక్టార్ ఆఫీసర్ మరియు పరిశీలకులకు తెలియజేయాలన్నారు.
ఎన్నికల రోజు చేయకుడనివి ఏ వర్గం వారి నుంచి ఆతిథ్యం తీసుకొనరాదని భోజనం ఏర్పాట్లు డిపార్ట్మెంట్ ద్వారానే చూసుకోవాలి, మీకు నిర్ణయింపబడిన డ్యూటీ పాయింట్ పోలింగ్ స్టేషన్ ఆవరణ వదిలి వెళ్ళరాదు, ఓటర్ల వద్ద నుండి ఎటువంటి వస్తువులు అనగా ఫోన్లు పర్సు లు తీసుకొని రాదు అదేవిధంగా పోలింగ్ బూత్ లోకి ఎలాంటి వస్తువులను అనుమతించరాదు, ఎవరితోనో అతిగా సిద్ధంగా ఉండకండి, ఎన్నికలకు సంబంధించిన ఏవైనా సంఘటనలను దాచవద్దు. వీలైనంత త్వరగా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలి, ఏ పక్షం నుండి ఎటువంటి సహాయాన్ని అంగీకరించవద్దు లేదా ఏ పార్టీ లేదా అభ్యర్థి అవకాశాలను మెరుగుపరచడంలో సహాయపడే పద్ధతిలో ప్రవర్తించవద్దు, భద్రత కల్పించడం మరియు శాంతిభద్రతలను నిర్వహించడం మినహా పోలింగ్ బూత్ లో ఎన్నికల ప్రక్రియలో మిమ్మల్ని మీరు ప్రమేయం చేసుకోకండని సూచించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ అబ్జర్వర్ కలురామ్ రావత్, ఎక్సపెండిచర్ అబ్జర్వర్, వరుణ్ స్వామి ఐఆర్ఎస్ , జిల్లా కలెక్టర్ గుగులోతు రవి, గారు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, ఐటి బీపి కమాండంట్ అడోలీ చాసీ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజులందరు అభివృద్ధి వైపు నడవాలి: చల్లా వంశీచంద్ రెడ్డి

జడ్చర్ల మే 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ముదిరాజులందరు అభివృద్ధి వైపు నడవాలని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు . పట్టణ కేంద్రంలోని చంద్ర గార్డెన్స్ లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డిలతో కలిసి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముదిరాజులు సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయరంగాలలో అభ్యున్నతి చెందాలని అయన ఆకాంక్షించారు.గత ప్రభుత్వ పాలనలో కుల వృత్తి పేరు మీద సామాజిక దోపిడీ చేశారని అయన ఆరోపించారు.కెసిఆర్ ఓ పక్క కులాన్ని గుర్తించి మరో పక్క కులాల వారీగా రాష్ట్రంలో సంపదను కొల్లగొట్టారని అయన పేర్కొన్నారు. బిజెపి పార్టీ వల్ల దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిపోవడం చూస్తే ఎస్సీ,ఎస్టీ,బిసి రిజర్వేషన్ల పరిస్థితి ఏమవుతుందో ప్రజలందరూ గమనించాలన్నారు.




కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి ప్రజా సంక్షేమాన్ని సాధించుకోవాలని అయన తెలిపారు. ధైర్యానికి మారుపేరుగా నిలిచిన ముదిరాజు బిడ్డల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దైన ముద్ర వేస్తూ ప్రజా పాలనలో బీసీ-డి నుండి బిసి-ఎ గా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నారని అయన తెలిపారు.
తనను మహబూబ్ నగర్ ఎంపీగా గెలిపిస్తే ముదిరాజు అభ్యున్నతి కోసం పార్లమెంటు వేదికగా మీ వాణిని బలంగా వినిపించి అభివృద్ధి వైపు నడిపించే దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి ఎన్ పి వెంకటేష్, దుష్యంత్ రెడ్డి, దత్తాత్రేయ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, గోనెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డీ.కే అరుణ జన్మ దిన వేడుకలు

మహబూబ్ నగర్ మే 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. 65వ బర్త్ డే సందర్భంగా పద్మావతి కాలనీ లోని అరుణ నివాసానికి అభిమానులు, పార్టీకార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అరుణ కు పుష్ప గుచ్చాలు అందజేస్తూ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా అభిమానులు అరుణ తో 64 కేజీల స్పెషల్ కేక్ కట్ చేయించారు.

## పెద్దపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింట ప్రచారం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే04:
నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని పెద్దపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం



నిర్వహించారు.కాంగ్రెస్,బీజేపీ చెప్పే అబద్ధపు మాటలు ఎవరు నమ్మవద్దు అని బిఆర్ఎస్ అన్నారు.మహబూబ్నగర్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మద్దూర్ మండల మాజీ అధ్యక్షుడు,ఉద్యమకారుడు,నీలి జనార్దన్ ఆధ్వర్యంలో పెద్దపూర్ గ్రామంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.మహబూబ్నగర్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డిని తప్పకుండా మే13 న కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపూర్ గ్రామా అధ్యక్షుడు కృష్ణారెడ్డి,పుల్లారెడ్డి,కృష్ణయ్య,కుమ్మరిరవి బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే04:
ముఖ్యమంత్రి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏ తిరుపతిరెడ్డి,సమక్షంలో మద్దూరు మండల మోమినాపూర్ గ్రామం నుంచి శనివారం రోజు హైదరాబాదులో తన నివాసంలో వివిధ



పార్టీల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు రవికుమార్ అడ్వకేట్, బాలకృష్ణ చారి, భీంపూర్ రాజు పాల్గొన్నారు పార్టిలో చేరినవారు, డి నర్సిములు, బొంత వెంకటేష్, బోయిని కనకప్ప,జగిరి కనకప్ప, జాగిరి రమేష్, బొగ్గుల నర్సిములు,డి కనకద్రి, బొంత హన్మంతు,డి బ్రహ్మయ్య, బోయిని లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ హెూమ్ ఓటింగ్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే04:
నారాయణపేట జిల్లాలో ఇంటి నుంచి ఓటు సేకరించే (ఓట్ ఫ్రమ్ హెూమ్) ప్రక్రియను మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం



పరిధిలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపుకలెక్టర్ మాయంక్ మిత్తల్ తెలిపారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభము కాగా శనివారం మరికల్ మండల్ పరిధిలోని కనుమనూరు గ్రామంలో హెూమ్ ఓటింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా, ఇంటి వద్ద నుండే ఓటు వేసేలా ఎన్నికల సంఘం హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం వల్ల సీనియర్ సిటిజన్లు, దివ్యంగులకు ఎంతో వెసులుబాటు లభించిందని,ఇళ్ల వద్దనే వారు ఓటు హక్కును వినియోగించు కుంటున్నారని అదనపుకలెక్టర్ తెలిపారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం,మే 4.ప్రజాజ్యోతి:** మండలములోని నేతకానిపల్లి, మహబూబ్ పల్లి గ్రామాలలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను ప్రజలను కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని,ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి పిసిసి మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య సీనియర్ నాయకులు లింగమల్ల దుర్గయ్య మహిళా అధ్యక్షురాలు జాడి కీర్తి భాయ్ మాజీ సర్పంచ్ జాడి రాజయ్య ప్రచార కమిటీ కార్యదర్శి రాజు కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**రేగొండ, ప్రజా జ్యోతి మే 4 :** రేగొండ మండలం రాయపల్లి గ్రామం వద్ద బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ఉపాధి హామీ పని చేస్తున్నటువంటి కూలీలను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. బిజెపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ ను మెజారిటీతో గెలిపించాలని కోరినారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వం మళ్లీ రావాలని తద్వారా దేశం రాష్ట్రం ప్రజలు ఎంతో అభివృద్ధి చెందుతారని ఆయన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మజ్జిగ ప్యాకెట్లు ఉపాధి హామీ కూలీలకు అందించడం జరిగింది దాసరి తిరుపతిరెడ్డి వెంట నీటూరి శ్రీనివాస్ దాసరి అమృత రెడ్డి శోభన్ కన్నం రాజ్ దాట్ల ఐలయ్య నరేందర్ పున్నం సాయి విష్ణు రెడ్డి శ్రీకాంత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం కమిషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




**భూపాల్ పల్లి బ్యూరో మే 4 (ప్రజా జ్యోతి):** ఈవీఎంల కమిషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు రాకుండా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నుండి కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించనున్న కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన భద్రత, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు కమిషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకుండా కమిషన్ ప్రక్రియ జరగాలన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి అభ్యర్థి గుర్తును ఈవీఎం మిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని, మూడు ఈవిఎం మిషన్ల 3 ఏర్పాటు చేయడం జరుగుతున్నందున సీరియల్ నెంబర్ తప్పకుండా ప్రచురించాలన్నారు. ఈవీఎం కమిషన్ తర్వాత నిశితంగా పరిశీలించి సీల్ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్.ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను గెలిపించాలి

### జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య

**చిట్యాల( ప్రజా జ్యోతి) మే4,** కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు.శనివారం అయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తానని చెబుతున్న బిజెపి పార్టీని ఓడించాలని అన్నారు ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు దేశంలో ఎలాంటి హక్కులు లేవని మాట్లాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న బిజెపి నాయకులను ఓడించాలని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించి రాజ్యాంగాన్ని కాపాడుకొని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు.



# చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు



**భూపాలపల్లి టౌన్,ప్రజాజ్యోతీ, మే4:** ఎండల తీవ్రతను తట్టుకోవడానికి చలివేంద్రాలు ఉపయోగకరంగా వుంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని అంబెడ్కర్ బొమ్మ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు జడ్జి గారు మాట్లాడుతు వివిధ గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల యొక్క సౌకర్యార్థం, వారి దాహన్ని తీర్చడం కోసం అంబెడ్కర్ చౌరస్తా లోని బస్సు స్టాండ్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఎండల యొక్క తీవ్రత విపరీతంగా ఉందని, ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని జడ్జి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ కే. జయరాం రెడ్డి గారు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల గారు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ గారు, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ, అధ్యక్షులు పోచన్న, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**భూపాలపల్లి బ్యూరో మే 4 (ప్రజా జ్యోతి):** పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. మే 5వ తేదీ నుండి 8వరకు జరగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియపై సెక్టార్ అధికారులు, ఈవిఎం కమిషనింగ్ అధికారులతో శనివారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి జిల్లా కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను రెండు కేటగిరీలుగా విభజించడం జరిగిందని మన జిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులు, తమ సొంత జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సోమవారం ప్రత్యేక సెలవు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వారిచ్చిన ఆప్షన్ ప్రకారం జిల్లాలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 2245 మంది ఉద్యోగులు మన జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారని అన్నారు. ఈవియం కమిషనింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. ఈవియం కమిషనింగ్ చేసే పద్ధతిని పి.పి.టి ద్వారా సెక్టార్ అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మంగిలాల్, సెక్టార్ అధికారులు, కమిషమింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**వెంకటాపురం మే 4 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఈనెల13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక.బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి హస్తం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని ఓటర్లకు వివరించారు.కేంద్రంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి లోకసభకు పంపించాలని అన్నారు.గతంలో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గం లోని ఈ ప్రాంతంలో రోడ్లు,వంతెనలు,పాలెంవాగు ప్రాజెక్ట్,పూసూరు వద్ద గోదావరిపై బ్రిడ్జి ఇలా ప్రజలకు ఉపయుక్తంగా ఉండే మంచి మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు.ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం. మోహన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,చిడెం.శివ, శ్రీరాముల.రమేష్,మద్దుకూరి. ప్రసాద్, గాంధర్ల.నాగేశ్వరరావు, గుండమల్ల.కిరణ్, ఐలయ్య, ఎంపీటీసీలు కొండపర్తి.సీతాదేవి,గార్లపాటి. రవి,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- మంగపేట మండల తిమ్మంపేట, బుచ్చంపేట, చేరుపల్లి, బాలన్నగూడెం గ్రామల నుండి సుమారుగా 200 మందికి పైగా చేరికలు...
- కాంగ్రెస్ పార్టీని నమ్మి పార్టీలోకి వస్తున్న వివిధ పార్టీల నాయకులకు అందరికీ అండగా సీతక్క ఉంటారు...
- నూతనంగా పార్టీలోని వచ్చిన వారందరికీ ఆహ్వానం పలికిన అశోక్ మరియు సూర్య గార్లు...



**మంగపేట,మే04(ప్రజా జ్యోతి):** మంగపేట మండల తిమ్మంపేట గ్రామం నందు మండల ఇంఛార్జిలు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, పూజారి సురేందర్ మరియు మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య విచ్చేసి తిమ్మంపేట, బుచ్చంపేట, బాలన్నగూడెం మరియు చెరుపల్లి గ్రామాల నుండి వివిధ పార్టీల నుండి సుమారుగా 200 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, అశోక్ మరియు సూర్య వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భముగా అశోక్ మరియు సూర్య మాట్లాడుతూ నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారందరికీ స్వాగతం తెలుపుతూ, ప్రతి ఒక్కరికీ అండగా సీతక్క ఉన్నారని, అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ మహబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసి, రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, భారతావని సంకెళ్లు తెంచి భరతమాత నుదిట సింధూరం దిద్దిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, అటువంటి కాంగ్రెస్ పార్టీ కొందరు నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆర్థిక సంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు, ప్రాజెక్టులు, రాజాభరణాల తొలగింపు, బ్యాంకింగ్ వ్యవస్థ, భూసంస్కరణల చట్టం, పేదలకు భూములకు పంపిణీ, వ్యవసాయాభివృద్ధి, భారీ, మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పడం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, లక్ష రూపాయల పంట రుణమాఫీ, ఆహార భద్రత చట్టం, అటవీ హక్కుల చట్టం, ఇందిరా క్రాంతి పథం, డ్వాక్రా రుణాలు, పేద ప్రజల అభివృద్ధి కొరకు ఎన్నో అత్యుత్తమ పథకాలు రూపొందించిన అత్యుత్తమ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు పెంచి, ఇంధనం ధర పెంచి, జి.ఎస్టీ ద్వారా పేదల నడ్డి విరుస్తూ, ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల చేతిలో దేశం యొక్క భవితవ్యాన్ని తాకట్టు పెట్టారని అన్నారు. మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ, కావాలని మతం పేరిట మారణహోమం చేస్తూ భారత దేశ భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని గద్దెనెక్కిన బీజేపీ పార్టీ, ప్రధాని అయి పదేండ్లు కావోస్తున్నా ఇంతవరకు ప్రతి ఏటా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా దేశం యొక్క భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని అన్నారు. తాతల దగ్గరి నుండి ధనిక కుటుంబం అయిన రాహుల్ గాంధీ కుటుంబం ప్రజా సేవా కొరకు వారి డబ్బును పెట్టారు తప్ప, ఇప్పటివరకు సొంత ఇల్లు కూడా లేని వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. దేశానికి ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ కావాలంటే మనమందరం చేతి గుర్తుకు ఓటు వేసి బలరాంనాయక్ ని గెలిపించాలని కోరారు. గత 34 యేండ్ల నుండి గాంధీ కుటుంబం నుండి ప్రధాని అయ్యే అవకాశం ఉన్న కూడా తృణపాయంగా వదిలిన కుటుంబం రాహుల్ కుటుంబం అని అన్నారు.

మహబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఇదివరకు కాంగ్రెస్ హయాంలో కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ములుగు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చాడు అని, ఎన్నో జాతీయ రహదారులు, వంతెనలు, స్కూళ్లు తీసుకువచ్చిన ఘనత బలరాంనాయక్ ది అని అన్నారు. సీతక్క మంత్రిగా గెలిచిన మూడు నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 3 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్లు వేయించారు అని, ఇంకా పది కోట్ల రూపాయలను నియోజకవర్గంలోని అంతర్గత రోడ్ల కొరకు తీసుకువస్తున్నారు అని, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున, ఎలక్షన్ కోడ్ ముగియగానే వెంటనే ఆ పనులు ప్రారంభించి ములుగు నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు సీసీ రోడ్డు చేసి నిజమైన అభివృద్ధి చేస్తారని అన్నారు. అందుకు మీరంతా ఏకమై బలరాంనాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అతన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్న అని, ఎంపీగా అతను గెలవడం వలన, గిరిజన ప్రాంతాలకు కేంద్రం నుండి నిధులు ఎక్కువగా వస్తాయని, సీతక్క చెయ్యికి అతని చెయ్యి కూడా తోడైతే ములుగు నియోజకవర్గం అత్యంత తొందరగా అభివృద్ధి జరుగుతుందని కావున కార్యకర్తలు అందరూ సీతక్క ని ఎలా అయితే భారీ మెజారిటీతో గెలిపించారో అలాగే బలరాంనాయక్ ని గెలిపించాలని కోరారు.

బి.ఆర్.ఎస్.పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన సభ్యులు పూజారి ఏకాంతం గౌడ్, నక్క ముత్యాలు, నక్క వీరయ్య, నాలి లక్ష్మి బాబు, చీమల రవి, ముత్యం కృష్ణ, కొత్తోజు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సారయ్య, నక్క సైదులు, పడకంటి కృష్ణ చారి, తుమ్మల సుధాకర్ రెడ్డి, మెరుగు నాగభూషణం గౌడ్, సామ యుగేందర్ రెడ్డి, పల్లె రాములు, చిన్నపల్లి నరసింహ రావు, పెండెమ్ సమ్మయ్య, నన్నేబోయిన శ్రీనివాస్, వేల్పుల తిరుపతయ్య, మద్దిరాల నరేందర్, బంటు విశ్వనాథం, బత్తుల బాలకృష్ణ, దంతాలపల్లి సాంబయ్య, గంగెర్ల నరసింహ రావు, మద్దిరాల సత్యనారాయణ, పోలేబోయిన అర్జున్ రావు, బాంబోతుల నాగార్జున, బీజేపీ పార్టీ నుండి గడ్డం ఉప్పలయ్య గౌడ్, పగిడిపల్లి వీరయ్య, పగిడిపల్లి కొమురయ్య బీఎస్పీ పార్టీ నుండి ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎంపెల్లి వీరస్వామి, బీఎస్పీ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు ఉర్లగొండ మురళీ గౌడ్, తోటమల్ల అబ్రహం తో పాటు ఇంకా 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య, మాజీ జడ్పీటీసీ కోట మల్లికార్జున్, మంగపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాల్లు, యూత్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించాలి



- కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

**పాలకుర్తి మే 04( ప్రజా జ్యోతి):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి సిపిఎం బలపరిచిన వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు.శనివారం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిపిఎం నాయకులు సోమసత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సింగారపు రమేష్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి దేశాన్ని సర్వనాశనం చేసిందని, దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కూడా ప్రైవేట్ పరం చేసిందని అన్నారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాసిందని దళితుల మీద దాడులు మైనార్టీల మీద దాడులు మహిళల పైన దాడులు ఇలా అనేక రకాలుగా తన మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగించిందని అన్నారు. దేశంలో అతిపెద్ద కుంభకోణం ఎలక్ట్రోల్ బ్రాండ్ల రూపంలో అవినీతి చేసిందని అవినీతి చేసిన అనేకమంది బడా వ్యాపారులను దేశం దాటించిందని అన్నారు. దేశంలో కార్పోరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో కొనసాగిన కెసిఆర్ హామీలు అమలు చేయకుండా పాలన కొనసాగించి ఇప్పుడు ఓట్లు అడిగే నైతికత కోల్పోయారని కెసిఆర్ ను ఎవరు నమ్మే పరిస్థితి లేరని అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని లౌకిక తత్వాన్ని పెంపొందించాలన్న ఆలోచనతో ప్రజలకు మెరుగైన పాలన అందించాలని ఇండియా కూటమికి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.పార్టీ శాఖలు ఉన్న గ్రామాలలో విస్తృతంగా కావ్య గెలుపు కోసం ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సిపిఎం నాయకులు మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిరా రాజు, శ్రీలత, గోగుల సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఒగ్గుల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### పాలకుర్తిలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్



**పాలకుర్తి మే 04( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆమిడాల యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మండలంలోని వివిధ గ్రామల బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, 1000 మంది మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండోలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయని అన్నారు, కారు పార్టీ చేసిన మోసాలకు నియోజకవర్గ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు.కొత్తగా చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ అభ్యర్థి కడియం కావ్య ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కుమార్, శ్రీనివాస్, చిలువేరు కృష్ణమూర్తి, పసులది ఐలయ్య, హరీష్,ఎస్సీ జిల్లా నాయకులు జలగం కుమార్, గాదపాక భాస్కర్, అమ్మగారి నాగయ్య యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్కు ఓటు వేసి ఆశీర్వదించండి..

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి, మే4 ( ప్రజా జ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెల్చాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఓటర్లను కోరారు. వెలిచాల రాజేందర్ గెలుపుకై ఎల్కతుర్తి మండలం జగనాధపూర్ గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ హాజరై ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి పొన్న ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు .

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- గంధం సురేష్ కొండ మల్లేపల్లి
- మాజీ ఉప సర్పంచ్

కొండమల్లేపల్లి మే 04 ప్రజా జ్యోతి: దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దేశంలో కాంగ్రెస్ వేవ్ కనిపిస్తుందని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని



అవ్వడం ఖాయమని కొండ మల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్ హాయాంలో జరిగిన అభివృద్ధి గ్రామాలలో కనిపిస్తుందని అన్నారు. పేదల జీవితాలలో వెలుగును నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.మరోసారి ప్రజలను మోసం చేసేందుకు.. ముందుకొస్తున్న బీఆర్ఎస్, బీజెపి పార్టీలను నమ్మొద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పారు. దేశంలో బీజెపి ప్రజాస్వామ్య వ్యవస్థలను విచ్చిన్నంచేసిందని ఆరోపించారు.13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ, మే 04, ( ప్రజా జ్యోతి ) : సామాజిక సేవకుడు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పుట్టినరోజు వేడుకలను శనివారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో,పట్టణం లోని వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు అనంతరం డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 100 మంది యువకులు రక్తదానం చేశారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ నాయకత్వంలో నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అందరం సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, అర్జున్, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, మోయిజ్, పందిరి అనిత, చల్లా నాగమ్మ, వెంకన్న, రుణాల్ రెడ్డి, లావూరి రవి నాయక్, ఎంపిటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గూబ్లి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద పిల్లలకు ఎమ్మెల్యే చేత దుస్తులను పంపిణీ చేశారు.

లైబ్రరీలో గ్రూప్స్ అభ్యర్థులకు మెటీరియల్ అందజేత:– బిఎల్ఆర్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ లో గల లైబ్రరీలో శనివారం గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మెటీరియల్, నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే బిఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అభ్యర్థులు, లైబ్రేరియన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చదివి గ్రూపు పరీక్షలలో ఉద్యోగాలు సాధించాలని, "మన మిర్యాలగూడ"కు పేరు తీసుకోరావాలని కోరారు.

డైమండ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ,మజ్జిగ పంపిణీ వాసవి డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మిర్యాలగూడ రైతు బజార్ వద్ద మాశెట్టి





శ్రీనివాస్(డైమండ్) ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సుమారు 300 మందికి కిచిడి, పెరుగన్నం, మజ్జిగ పంపిణీ చేశారు. డైమండ్ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ గట్టు వెంకటేశ్వర్లు,ముత్తా మానస,మా శెట్టి మౌనిక, మాశెట్టి సూర్య కమల్,డైమండ్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ దేవకి రామకృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, లకుమారపు వరుణ్, గందే రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి తెలంగాణ మాలాల ఐఖ్య వేదిక సంపూర్ణ మద్దతు

కొండ మల్లేపల్లి మే 04 ప్రజా జ్యోతి: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం మరియు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు పథకాలు అద్భుతంగా ఉన్నాయనీ, ముఖ్యమంత్రి పదవికి ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులలో రెండు పథకాలను అద్భుతంగా అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి దేనని,100 రోజుల లోపే మరో మూడు పథకాలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కి దక్కుతుందని తెలంగాణ మాలాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పెరుమల్ల వినోద్ కుమార్ తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో బిజెపి పార్టీకి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చుతామని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తామని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ మరియు కర్ణాటక ఎంపీ అనంత కుమార్ హెగ్డే మరియు బీజేపీ పార్టీ పెద్దలు చెపుతున్నారని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను తొలగిస్తామని చెప్పుతున్న బిజెపి పార్టీ నాయకులు మరియు దేశంలో దళిత గిరిజనుల పై ఆదివాసీలపై దాడులు చేయిస్తున్న బిజెపి పార్టీని దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా కోరారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీ వర్గాల ప్రజలు తన హక్కులను రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సందర్భంగా గుర్తు చేసారు. కులతత్వ మతతత్వ బిజెపి పార్టీని దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా చేయాలంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బిజెపి పార్టీని ఓడించాలని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న కుందూరు రఘువీర్ రెడ్డి కీ అన్ని వర్గాల ప్రజలు మరియు దళిత, బహుజనులు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అవినీతికర బిజెపిని, అవకాశవాద కాంగ్రెస్, బిఆర్ఎస్ ఓడించి ప్రజల పక్షాన పోరాడే సిపిఎం గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు

తుంగతుర్తి మే 4 (ప్రజా జ్యోతి) అవినీతిలో నెంబర్ వన్ పొజిషన్లో ఉన్న బిజెపిని, అవకాశవాద కాంగ్రెస్, బిఆర్ఎస్ లను ఓడించి ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి. జాహంగీర్ ను గెలిపించాలని సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ సిపిఐ ఎం పార్టీ నాయకులు కామ్రేడ్ వంజరి లక్ష్మయ్య, మరి పప్పుల నరసయ్య మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచార కార్యక్రమా నిర్వహించి మాట్లాడారు.అవినీతిపై పోరాటం చేస్తానన్న మోడీ ఇప్పుడు దేశంలో అత్యంత అవినీతి పార్టీగా బిజెపిని మార్చాడని విమర్శించారు. వేలకోట్ల దందా కొనసాగిస్తూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు, అవినీతిపరులకు మొత్తం ప్రభుత్వ రంగాన్ని దారా దత్తం చేశారని ఆవేదన వెలుబుచ్చారు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.మరో మారు దేశంలో బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యం పోయి నియంతృత్వత్వం



పెరుగుతుందని, రాజ్యాంగం, రిజర్వేషన్లు లేకుండా చేస్తారని అందుకే ఓటుతో బిజెపిని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం, ప్రజల హక్కులను అమలు చేయాలని, సాగు తాగునీరు అందించాలని, విద్యా, వైద్యము అన్ని వర్గాల అందాలని ప్రజల కోసం కోసం పోరాడే అభ్యర్థిని గెలిపిస్తే నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారని ఈ ఎన్నికల్లో ప్రజలందరూ ఒకసారి ఆలోచించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, సోషల్ మీడియా బాధ్యులు జగదీష్,నర్సింగ్ రావు,మండల నాయకులు వంజరి వెంకన్న, విష్ణుమూర్తి, దేవరాజ్, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటులో త్రిముఖ పోటీ

- సవాళ్లతో జోరందుకున్న పార్టీల ప్రచారాలు...
- ఆరు గ్యారంటీలతో అదరగొడుతున్న కాంగ్రెస్
- రైతు సమస్యలే ఏజెండాగా బిఆర్ఎస్ ప్రచారం
- 400 ఎంపీ సీట్లు టార్గెట్ గా బిజెపి ప్రచారం

సంస్థాన్ నారాయణపురం మే 04, (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలు మరో తొమ్మిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ దశలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఎన్నికలు త్రిముఖ పోటీగా మారుతున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం ఇతర చిన్నాచితక పార్టీలు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీలో ఉన్నా ప్రధాన పోటీ కేవలం కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్యనే ఉంటున్నట్లుగా స్పష్టమవుతుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నేతల మధ్య సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలతో ప్రచారంలో అదరగొడుతున్నదనీ చెప్పవచ్చు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ ప్రజలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజెపి నాయకులు 400 ఎంపీ సీట్లు లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో పోలిస్తే బిజెపి పార్టీ ప్రచారంలో కొంత వెనకబాటుకు గురైతున్నట్లుగా తెలుస్తుంది. అన్ని పార్టీల కంటే ముందే బిజెపి



తన అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ను ప్రకటించిన ప్రచారంలో వెనుకబడి పోయినట్లుగా తెలుస్తున్నది. నామినేషన్ల పర్వం నుంచి నేటి వరకు అన్ని నియోజకవర్గాలు, మండలాలు, మున్సిపాలిటీలు, కార్నర్ మీటింగులతో కాంగ్రెస్ బిఆర్ఎస్ లు పార్టీలు ప్రచారంలో జోరును కొనసాగిస్తున్నాయి.

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం బీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాపల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించడం కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని పార్లమెంటు ఇన్చార్జిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు. దీనితో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో ఇప్పటికే నియోజకవర్గస్థాయి సభలతోపాటు మండలాల కార్నర్ మీటింగ్ లతో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కెసిఆర్ కుటుంబం మొత్తం అవినీతిలో కూరుకు పోయిందంటూ వారంతా జైలుకు వెళ్ళక తప్పదు అంటూ ప్రజలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిందని, ఫోన్ టాపింగ్ తో పాటు ఇతర కేసులలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు జైలుకు వెళ్లక తప్పదంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేశంగా చేస్తున్న ప్రసంగా లతో ప్రజల నుంచి విపరీత స్పందనలు వస్తున్నాయి. దీనికి తోడు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు ఇచ్చేసి తీరుతామంటూ స్పష్టం చేస్తున్నారు. మిగులు బడ్జెట్ తో ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చాలని ధ్వజమెత్తుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే హామీలన్నీ అమలు చేయాలని కెసిఆర్ కుటుంబం చెప్పడం హాస్యాస్పదంగా ఉందంటూ ప్రజలకు విడమర్చి వివరిస్తున్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని రాజగోపాల్ రెడ్డి ధ్వజమెత్తుతున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందనీ



రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా కార్నర్ మీటింగ్లకు, ర్యాలీలకు వేలాదిమంది ప్రజలను తరలిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.


తప్పుడు హామీలతోనే కాంగ్రెస్ గెలిచింది : మాజీ మంత్రులు

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన తప్పుడు హామీలతోనే అధికారంలోకి వచ్చిందంటూ బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డిలు భువనగిరి నియోజకవర్గం లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చేయలేకపోయారని ధ్వజమెత్తుతున్నారు. రైతుబంధు, కల్యాణ లక్ష్మి, రెండు లక్షల రుణమాఫీ, పెన్షన్ల పెంపు, 24 గంటల కరెంటు, తాగునీటి సరఫరా వంటి ప్రముఖ పథకాలను అమలు చేయలేదంటూ ప్రజలకు వివరిస్తున్నారు. బీసీ అభ్యర్థి అయిన క్యామ మల్లేషను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా పనిచేయాలంటే బిఆర్ఎస్ ఎంపీ



అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు.

భువనగిరిలో బిజెపిని గెలిపించండి: అభ్యర్థి బూర నరసయ్య గౌడ్



భువనగిరి పార్లమెంటులో బిజెపిని గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ప్రజలను కోరుతున్నారు. మాజీ ఎంపీగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంపై తనకు పట్టు ఉందని సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని వివరిస్తున్నారు. గతంలో ఎంపీగా తాను పలు అభివృద్ధి పథకాలైన ఎయిమ్స్, జాతీయ రహదారులు వంటి పలు పథకాలను మంజూరు చేయించినట్లు వివరిస్తున్నారు. దేశంలో 400 పార్లమెంటు సీట్లను బిజెపి గెలవబోతున్నదని భువనగిరిలో కూడా తనను గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. కానీ నోటిఫికేషన్ కంటే ముందే అభ్యర్థి పేరును ప్రకటించిన బిజెపి ప్రచారంలో ప్రచారంలో అన్ని పార్టీలకంటే వెనకబడిపోయినట్లు తెలుస్తుంది. బిజెపి అభ్యర్థి పార్టీ నాయకుల సమావేశాల తో పాటు, బీసీ కుల సంఘాలను కలుస్తూ అంతర్గతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తుంది. కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలను ప్రారంభించి ఎన్నికల్లో నరసయ్య గౌడ్ ను గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు రాష్ట్ర నాయకులతో ప్రస్తుత, మాజీ మంత్రులతో విస్తృత ప్రచారం నిర్వహిస్తుండగా బిజెపి మాత్రం ఆ స్థాయిలో ప్రచారాలు చేపట్టకపోవడం కొంత కార్యకర్తలను నిరాశకు గురి చేస్తున్నది. బహిరంగ సభల వంటి ప్రచారాలలో బిజెపి వెనుకబడిపోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కోదాడ ఎఆర్, ఎఆర్ స్విమ్మింగ్ పూల్ లో సందడే సందడి

కోదాడ టౌన్ మే 4 (ప్రజా జ్యోతి) కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం వద్ద గల ఎ ఆర్, ఎ ఆర్ స్విమ్మింగ్ పూల్ వద్ద సందడి వాతావరణం నెలకొన్నది. పిల్లలకు ఎగ్జామ్స్ అయిపోయి సెలవులు రావడంతో వేసవిలో ఈత నేర్చుకునేందుకు, ఎండ వేడి నుండి ఉ



పశమనం పొందడంతోపాటు ఈతతో సంపూర్ణ ఆరోగ్యం కలగడంతోపాటు పిల్లలతోపాటు తల్లిదండ్రులు స్విమ్మింగ్ పూల్ లో గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు.కోదాడ పట్టణంలో రోజురోజుకు ఎండలు తీవ్రతరం కావడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు స్విమ్మింగ్ పూల్‌లో ఉత్సాహంగా గడుపుతున్నారు. కాగా నిర్వాహకులు గంటకు ఒక్కరికి 100 రూపాయలు నెల రోజులకు గాను ఒకేసారి కార్డు తీసుకుంటే 2500 రూపాయల ఫీజును తీసుకుంటున్నామన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9063270419 ను సంప్రదించాలన్నారు.

## కళాకారుడు గుంటి. పిచ్చయ్యకు దాసరి నారాయణరావు పురస్కారం

కోదాడ టౌన్ మే 4( ప్రజా జ్యోతి) కోదాడకు చెందిన జాతీయస్థాయి రంగస్థలహా కళకారుడు గుంటి.పిచ్చయ్యకుహాదర్శకరత్న డాక్టర్ దాసరి.హానారాయణరావు పురస్కారం వరించింది. గీతాంజలి కళామండలి వారు తెనాలిలో నిర్వహించిన అవార్డులో ప్రధానోత్సవ కార్యక్రమంలోహాతిధుల చేత



వారు పురస్కారాన్ని అందుకున్నారు.హాకొగా వారికి పురస్కారం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ లఘు చిత్ర దర్శకుడు తిరుప్ ఎర్పుల ఆధ్వర్యంలో శనివారం వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కళా రంగంలో మరెన్నో ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కౌన్సిలర్ గంధం. యాదగిరి, గుండె పంగు.రమేష్,గుండెల. సూర్యనారాయణ,చీమ. శ్రీను,మచ్చ. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రయుధం

కోదాడ టౌన్ మే 4 ( ప్రజా జ్యోతి) ఓటు వజ్రయుధం వంటిదని ప్రజలు ప్రలోభాలకు గురి కావద్దని కోదాడ మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి అన్నారు.శనివారం కోదాడ పట్టణం లో చేసిన ఓటు హక్కు వినియోగం పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా జాత ప్రదర్శన అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు నియోజక వర్గాల లో రెండు టీమ్ లు గా ఓటు హక్కు వినియోగం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఒక్కరు ఎన్నికల సమయం లో పలువురు ప్రలోభాలకు గురి చేస్తారని ఎవరుకూడ బహుమతులను తీసుకొని డబ్బుకు మద్యానికి మన ఓటు ను అమ్ముకోవద్దని సూచించారు. నిజాయితీగా ఓటు వేయడం తో ప్రజా స్వామ్యం పరిరక్షణ చేయాల్సిన భాధ్యత మన అందరి పైన ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమం లోతెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పల్లెల లక్ష్మణ్,పాలకుర్తి శ్రీకాంత్,పల్లెల రాము,మేడిపల్లి వేణు,గజ్జి మంజుల,వంటేపాక ప్రియాంక,నెమ్మాది స్రవంతి,జూనియర్ అసిస్టెంట్ వీరయ్య,బాబురావు,బియల్ ఓ నాగమణి,మీరా,మమత,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ



ప్రజాజ్యోతి నందిపేట్ : డొంకేశ్వర్ మండలంలోని దత్తాపూర్ మరంపల్లి గంగాసముందర్ గ్రామాలలో డొంకేశ్వర్ మండలాధ్యక్షుడు గుడిసెరాం భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాల ఇంచార్జ్ రవీందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు చేతనందించడానికి ఉపాధి హామీ పథకన్ని సోనియాగాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని గుర్తు చేసారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని త్వరలోనే రుణమాఫీ 4000 ల పెన్షన్ అందించడం జరుగుతుంది కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఎంపీ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు పిఎసిఎస్ చైర్మన్ భరత్ రాజు రెడ్డి వెంకట రమణ శ్యామ్ గౌడ్ డొంకేశ్వర్ మాజీ సర్పంచ్ చందు సుంకరి నాగరాజు కొట్టే చిన్న భూమన్న గణేష్ మహిళా మండలాధ్యక్షురాలు స్రవంతి ప్రసాద్ గంగాధర్

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



రుద్రూర్, మే 4 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. చేయి గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షేట్కార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండుటెండలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జనరల్ సెక్రటరీ పట్ల సురేష్ , బొప్పపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి.దత్తు, కృష్ణ, సోమేష్, సాయిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



రుద్రూర్, మే 4 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని రుద్రూర్, చిక్కడ్ పల్లి, రాణంపల్లి, బొప్పాపూర్, అక్బర్నగర్, సులేమాన్ తదితర గ్రామాలల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. చిక్కడ్పల్లి గ్రామ శివారులోని చెరువు వద్ద ఉపాధిహామీ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసిదజహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కారు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కడ్పల్లి రవి, సుదర్శన్ గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండాఓటింగ్ ప్రక్రియ సజావుగా , సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జాగ్రత్త నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు చేశారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరపాలని అన్నారు. జిల్లాలో 4,546 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, పోలిష్ అధికారులు, ఉత్తర పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకొనుటకు వీలుగా ప్రతి నియోజక వర్గంలో ఒక ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. జుక్కల్ నియోజక వర్గానికి సంబంధించి మద్నూర్ తహాశీల్దార్ కార్యాలయంలో, ఎల్లారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో, కామారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి ఆర్డీ ఓ కార్యాలయంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 4,5 తేదీలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్,పొలిసు అధికారులు, 6,7 తేదీలలో ఇతర పోలింగ్ సిబ్బంది తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. మొత్తంగా శనివారం నుండి మంగళవారం వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ రావు, తహసీల్దార్ జనార్దన్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాగాల మూడు రోజులలో జిల్లాలో భారీ వర్షాలు అవకాశం

– వాతావరణ శాఖ హెచ్చరికలు – అదరపు కలెక్టర్ చంద్రమోహన్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4. రాగల మూడు రోజులలో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో ధాన్యం సేకరణ ముమ్మరం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీలో, రామేశ్వరపల్లి లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను, క్యాసంపల్లి లో ఓం సాయి వెంకటేశ్వర రైస్ మిల్లును, ఉగ్రవాయ్ లో గురు రాఘవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేసి నిర్వాహకులకు, రైస్ మిల్లు యజమానులకు, లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు , రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలు పడనున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, రాత్రి పొద్దుపోయాక కూడా ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు అవసరమైన లారీలను కేంద్రాలను అందించాలని, రైస్ మిల్లర్లు హమాలీలను ఎక్కువ పెట్టుకొని లారీ వచ్చిన వెంటనే అన్ లోడ్ చేసుకొని ట్రక్ షీట్ జారీచేయాలని కోరారు. అదేవిధంగా మిల్లు సామర్థ్యం మేరకు మరాడించిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని భారత ఆహార సంస్థకు నిర్ధారిత సమయంలోగా చేరవేయాలని ఆదేశించారు. ధాన్యం రాసులు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లను కేంద్రాల నుండి తీసుకొని ధాన్యం కుప్పలపై కప్పాలని రైతులకు సూచించారు. రైతులకు వడదెబ్బ తగలకుండా నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇదే రోజు గత ఏడాది యాసంగి తో పోలిస్తే రికార్డు స్థాయిలో ఒక లక్ష 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేశామని చంద్ర మోహన్ తెలిపారు. ఇప్పటి వరకు 325 కొనుగోలు కేంద్రాల ద్వారా 31,143 రైతుల నుండి సుమారు 387 కోట్ల విలువ గల 1,75,644 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 277 కోట్ల 64 లక్షలు రైతుల ఖాతాలో జమచేశామని, రైతులు కూడా సకాలంలో డబ్బులు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారని అదనపు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక





మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 4. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కాపూర్ లక్ష్మారెడ్డి శనివారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

## పిట్లంలో స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల ప్రచారం

– స్వతంత్ర ఎంపీ అభ్యర్థి గుర్రపు మచ్చేందర్



పిట్లం మే 4 (ప్రజా జ్యోతి) జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కి పూలమాలవేసి పిట్లం లోనీ గడపగడపకు పెళ్లి ప్రచారాన్ని ప్రారంభించారు. గతముందు పాలించిన నాయకులు, ప్రభుత్వాలు చేసిన సుగణకార్యాలను వివరిస్తూ సింహం గుర్తుకు ఓటేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ... నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే అమెరికా నుండి తిరిగి తిరిగి వచ్చి జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని అన్నారు. రైతు నేస్తం గా తాను ఉంటానని యువత ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసేందుకు స్వతంత్రంగా బరిలోకి వచ్చినట్లు తెలిపారు. అధికార పార్టీలు, ప్రతిపక్షం పార్టీల ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీతో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు. చదువుకున్న ఉద్యోగాలు లేక ఇంటి వద్దనే ఉంటూ పొలం పనులకే పరిమితమైన విద్యావంతులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. గెలుపు కోసమే హామీలను చెప్పే మాయమాటలు నమ్మకుండా నిత్యం ప్రజలతో ఉండి ప్రజల సమస్య పై పోరాటం చేసే నాయకునికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఇంటింటా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 4. మండలం గజ్జనాయక్ తండా చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి వారికి దర్శించుకొని డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎస్టి సెల్ అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామ్ చంద్రం, మైనార్టీ అధ్యక్షులు అస్లాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజమౌళి, మహమ్మద్ అలీ ఖాన్, నునవత్ గణేష్ నాయక్, గజ్జనాయక్ తాండ గ్రామ అధ్యక్షులు భూక్య బన్సీలాల్ నాయక్,గ్రామ యూత్ అధ్యక్షులు గుడ్ల నరేష్ ప్రకాష్ నాయక్ , రవి నాయక్, గోపీ, పూల్చంద్, కొమరయ్యా,తోకల భాస్కర్,శర్మన్ నాయక్, రాజు నాయక్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అనుమాన స్పదస్థితిలో ఉపాధి కూలీ మృతి

– పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు





నాగిరెడ్డిపేట మే 04(ప్రజా జ్యోతి) ఉపాధి కూలీ పనిచేసి చేస్తున్న ఓ కూలీ అనుమాన స్పదస్థితిలో మృతి చెందిన ఘటన మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జానకంపల్లి గ్రామానికి చెందిన భూమని రాములు (71) అనే వ్యక్తి శనివారం జప్తి జానకంపల్లి గ్రామ శివారులోని మల్లాది చెరువులో ఉపాధి హామీ పనులకు వెళ్లాడు. ఉపాధి హామీ పనులు చేస్తుండగా హఠాత్తుగా క్రింద పడిపోవడంతో రాములు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల వద్ద రాములు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య సాయవ్వ, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల వద్ద ఉపాధి హామీ కూలీ రాములు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై రాజు తెలిపారు. ఉపాధి హామీ కూలీ భూమని రాములు అనుమాన స్పదస్థితిలో మృతి చెందడంతో మండల కాంగ్రెస్ నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారికి ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి రావలసిన సౌకర్యాలు అన్నీ కల్పిస్తామని ఎమ్మెల్యే ద్వారా మండల నాయకులు వారి కుటుంబానికి ధైర్యం ఇచ్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రారెడ్డి విఠల్ రెడ్డి , తాండూర్ సొసైటీ చైర్మన్ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,నాయకులు సంజీవులు ,సుధాకర్ మురళి గౌడ్, శ్రీ రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు ఇంటింటా కార్యకర్తల ప్రచారం



మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 4. మండలం గజ్జ నాయక్ తండ చౌరస్తాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తరపున ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న గజ్యానాయక్ తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తోకల కిషన్, గ్రామ అధ్యక్షుడు లోయపల్లి శ్రీధర్ రావు, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాన్, గ్రామ జనరల్ సెక్రటరీ భాస్కర్, శ్రీరామ్, అజిత్, షాదుల్లా, దూజీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

– ఎన్నికల సాధారణ పరిశీకులు గోపాల్ జి తివారి





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4. ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి ఆదేశించారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారితోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రఘునాథరావు, అధికారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4. శనివారం కామారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో దుర్గవ్వ అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా ఎండ్రియల్ గ్రామంలోని న్యూ ఇండియన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ రావు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా శివాజీ రావును కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహం ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు అభినందించారు ప్రతి ఒక్కరు కూడా శివాజీ రావును స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని తెలిపారు.

## అభివృద్ధి చేశా మరోసారి ఆశీర్వదించండి

– ఆప్ కీ బార్ చార్ సౌ పార్‌లో అందరూ భాగస్వామ్యం కావాలి

– పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్



నాగిరెడ్డిపేట మే 04(ప్రజా జ్యోతి) దేశం కోసం,ధర్మం కోసం మోడీ కృషి చేస్తున్నారని ఆప్ కీ బార్ చార్ సౌ పార్ లో అందరూ భాగస్వామ్యం కావాలని జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బీబీ పాటిల్ రోడ్ షో లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి పథంలో ప్రయాణించాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలోని భాజాపాకు పట్టం కట్టాలని .గత పదేండ్లలో జహీరాబాద్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచానని మరో సారి ఆశీర్వదించండి ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని ఓటర్లను కోరారు. దేశం నరేంద్రుడి నాయకత్వలో అభివృద్ధి పథంలో దూసుకోపోతుందని ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి పనులను గురించి వివరించారు. మెదక్ నుంచి బోధన్ వరకు రెండు లైన్ల రహదారిని మంజూరు చేసినట్లు మోడీ హయాంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని, ఉజ్వల పథకాన్ని,సుకన్య పథకాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు. దేశంలో అభివృద్ధి జరగాలంటే మరోసారి ప్రధానిగా నరేంద్రమోడీ ని గెలిపించాలని పది సంవత్సరాలలో మోడీ చేసిన అభివృద్ధి సూచి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీ మరోసారి ప్రధాని అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేద వర్గాల ప్రజలకు బీజేపీ చేయూతనిస్తుంది అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, మోడీ గ్యారంటీ పై ప్రజల్లో ఆదరణ లభిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం మాటూరు, తాండూరు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బీబీ పాటిల్ సమక్షంలో కమలం గూటికి చేరి కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే గంగారాం, బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పైడి ఎల్లారెడ్డి, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, మోడీ గ్యారంటీ పై ప్రజల్లో ఆదరణ లభిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం మాటూరు, తాండూరు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బీబీ పాటిల్ సమక్షంలో కమలం గూటికి చేరి కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే గంగారాం, బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పైడి ఎల్లారెడ్డి, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించలంటే కాంగ్రెస్‌కి అండగా నిలవాలి

* గాంధీ భవన్ లో రాజ్యాంగ రక్షణ నిరసన దీక్ష లో
* మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్



**జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్ )** హైదరాబాద్ గాంధీ భవన్‌లో మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర్ అధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ నిరసన దీక్ష నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పలువురు పాల్గొన్ని ప్రసంగించారు. జాతీయ ఎస్సీ సెల్ అద్యక్షులు రాజేష్ లిలొత్య నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. విరమణ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ...రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం అని రెండు సంవత్సరాల కింద కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజనికం అంతా ఏకమై కర్రుకల్చి వాత పేట్టారని గుర్తుచేసారు.ఈ సారి కేంద్ర ప్రభుత్వం, మోడీ ని సైతం అంత ఏకమై ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్న మైంది అని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి నాలుగు వందల సిట్లు అని ఉదర గోడు తున్నరని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం అన్న బిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, దళీత, గిరిజన, బిసి ల రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బిజెపి నాలుగు వందల సిట్లు అడుగు తుందని ప్రజలు వారిని నమ్మి ఓట్లు వేస్తే బహుజనుల బతుకులు అగం మైతాయి అని అన్నారు. ప్రజల ముందు మంచి అవకాశం ఉంది అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇవ్వాలని, మనం అందరం ఏకమై ఒకటి గా ఉండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకోవడం ఒక్కటే శరణ్యం అని అన్నారు. కోంత మంది గుంట నక్కల్లా మరి 30 సంవత్సరాల దళీతుల పేరుతో ఉద్యమాలు నడిపి నేడు రాజ్యాంగం రద్దు చేస్తాం అనే బిజెపి తో అట్టాకగుతున్నరు అని వారి మాయలో పాడవద్దని అన్నారు. దళీత బాహుజనులంత మన సత్తా ఎంటో చుపియాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, ప్రజా సంఘాల చేసి చైర్మన్ గజ్జల కాంతం, దేవుని సతీష్ మాదిగ, ఊట్ల వరప్రసాద్, కూసపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పలువురు పాల్గొన్ని సంఘీభావం తెలిపారు.

## అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

* ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్



**కొల్చారం ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించాలని రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి హనుమమ్మ గార్డెన్ లో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించగా హాజరైన రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ని భారీ మెజారిటీ తో గెలిపించి మోడీ కి మెదక్ లోకసభ స్థానం ను బహుమతి గా ఇవ్వాలని బూత్ అధ్యక్షులను కోరారు., ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పాతురి దయాకర్ గౌడ్, కొల్చారం మండల ఎన్నికల ఇంచార్జి రమణ ,విజయ్ అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ మోడీ తోనే సాధ్యం

* జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్



**మెదక్ ప్రజాజ్యోతి:** భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘు నందన్ రావు గెలిపించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. శనివారం హవెలి ఘన్ పూర్ మండల కార్యవర్గ సమావేశం బూర్గుపల్లి గ్రామము లో నిర్వహించారు. .మండల అధ్యక్షులు ఈర్ల రంజిత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ హాజరై భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మోడీ ని మూడవ సారి ప్రధానిని చేయడానికి కమలం కు ఓటేసి అభ్యర్థిని గెలిపించాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశానికి మహిళా మోర్చా జిల్లా అద్యక్షురాలు బెండ వీణ సంతోష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## ఛాయ్ పే చర్చలో జెడ్పిటిసి పట్లోళ్ల అరుణ విజయ మోహన్ రెడ్డి




**జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్ )** మొగడంపల్లి మండలంలోని పడియాల్ తాండ, చున్నం బట్టి తాండ, నందు నాయక్ తాండ, మంద గుబ్బడి తాండలో శనివారం పాల్గొని తండాలలోని ప్రజలకు పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం చేసిన సంక్షేమం మరియు అభివృద్ధిపై చర్చిస్తూ ప్రస్తుతం దేశానికి బిజెపి ప్రభుత్వం ఎంత ముఖ్యం అని తెలుపుతూ మన అభ్యర్థి అయిన బీబీ పాటిల్ ని భారీ మెజార్టీతో గెలిపించడానికి బిజెపి సీనియర్ నాయకులు మండల జడ్పీటీసీ పట్లోళ్ల అరుణ విజయమోహన్ రెడ్డి,మండల అధ్యక్షులు సాతోలి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చాయి పే చర్చ లో నిర్వహించారు. ఈ చర్చలో బిజెపి నాయకులు ఉమేష్ లాల్ మాజీ సర్పంచ్,రూప్ సింగ్ మాజీ సర్పంచ్, జాను రాథోడ్ మాజీ ఉప సర్పంచ్, కే రూప్ సింగ్ మాజీ ఉప సర్పంచ్ వాచూ చౌహాన్ మాజీ మెంబర్ హరి సింగ్ రాథోడ్ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి బి పాండు మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్తా, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రమేష్, మండల ఉపాధ్యక్షులు వెంకట్, మాజీ మండల అధ్యక్షులు వీరా రెడ్డి, బూత్ అధ్యక్షులు నారాయణ, జిల్లా నాయకులు నౌబాద్ జగన్నాథ్, బీజేవైఎం మండల అధ్యక్షులు సుభాష్,మధు చౌహన్, జైసింగ్, శ్రావణ్, నాగ్ శెట్టి, హీరామేన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమ్మేళనం జయప్రదం చేయండి

ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్

**మెదక్ ప్రజాజ్యోతి :** జిల్లా కేంద్రం మెదక్ పట్టణం మాయా గార్డెన్ లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించ తలపెట్టిన మెదక్ పార్లమెంట్ స్థాయి దళిత సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్ కోరారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యఅతిథిగా కొల్లార్ (కర్ణాటక) ఎంపీ మునిస్వామి , పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు, పార్లమెంట్ కోఆర్డినేటర్ కొప్పు భాష విచ్చేయుచున్నరు.. కావున దళితులు దళిత మేధావులు, దళిత నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి, మెదక్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు యాదగిరి, దళిత మోర్చా నాయకులు వరప్రసాద్, సురేష్, సత్తి శివకుమార్ లు పాల్గొన్నారు.



## ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతూ




**జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్ )** ఎన్నికల్లో ఎటువంటి వివాదా లకు తావులేకుండా ప్రశాంత వాతా వరణంలో జరుపుకొవాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మొగుడంపల్లి మండలం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు సత్వర్, ఖాసింపూర్, మొగుడంపల్లి మండల కేంద్రంలో డిఎస్పి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.స్థానిక చీరాగ్ పల్లి ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభా లకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఓటర్లందరికి రక్షణగా తామున్నామని ధైర్యం ఇచ్చేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.గ్రామాల్లో వివాదాలు,గొడవలు సృష్టించేందుకు యత్నిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు, ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపా లైనా తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జహీరాబాద్ సీఐ రాజబోయిన రవి,హద్నూర్ సీఐ నైముద్దీన్,చీరాగ్ పల్లి ఎస్ఐ టి.నరేష్, ఝరా సంగం ఎస్ఐ రాజేందర్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఎస్ఐ లక్ష్మిరెడ్డి, కోహీర్ కృష్ణ గౌడ్, ఎస్సైలు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన గిరిజన నాయకులు శంకర్



**ఝరాసంగం, మే 04( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల కేంద్రంలో ఇటీవల బీజేపీ పార్టీ లో చేరిన చిలేపల్లి సీనియర్ గిరిజన నాయకులు శంకర్ తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల బి ఆర్ ఎస్ బృందం గ్రామానికి వెళ్లిన సందర్భంగా వారికీ గులాబీ కండువా వేసి తిరిగి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ ఆలయ ఛైర్మన్ నర్సింహా గౌడ్, సర్పంచ్ లు బస్వరాజ్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి సంగారెడ్డి, కిషన్ నాయక్ జిర్లపల్లి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చిన వెంకట్రాంరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, వెంకట్రాం రెడ్డిని ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలందరూ దీవిస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాగృతి రాష్ట్ర నాయకులు అనంతుల ప్రశాంత్, రైతు బంధు మండల మాజీ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్యలు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు కొండపాక, దమ్మకపల్లి గ్రామాలలో బారాస కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో మెదక్ ప్రాంత ప్రయోజనాల కోసం పార్లమెంట్లో కొట్లాడాలంటే నిస్వార్థంతో రాజకీయాల్లోకి వచ్చిన వెంకట్రాం రెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బొద్దుల కనకయ్య, బైరెడ్డి రాధా కిషన్ రెడ్డి, నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి, దోమల ఎల్లం, బాల బ్రహ్మం, దొమ్మాట మైపాల్ రెడ్డి, రాముల యాదగిరి, గుడిమల్ల బాలరాజ్, కాసపురం సంజీవరెడ్డి, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, చింతల శ్రీనివాస్ గౌడ్, పెరుగు ఆంజనేయులు, నల్లమాసు వెంకటేశం, సింగాటం రాములు, ముద్దుల తిరుపతి, కూరాటి రమేష్, మేకల మల్లేశం, బండి చంద్రం, చిట్టి నరసింహారెడ్డి, వికాస్ రెడ్డి, బర్రె శీను, ప్రశాంత్ గౌడ్, గొట్టి ఐలయ్య, మల్లమరి రవీందర్, సున్నం భాస్కర్, బలిజ రవి, రేపాక స్వామి తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల ప్రచారంలో శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు



**జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్ )**బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి పట్టణంలోని గాడి మొహాల్లాల లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, 4 నెలల కాంగ్రెస్ పాలనలో అటు రైతులు, ఇటు ప్రజలు ఇబ్బంది లకు గురవుతున్నారు అని అన్నారు.స్త్రీలకు 2500 ఇస్తామని మోసం చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులైన అందరికీ ఇప్పటికీ అందలేదు. ఇటువంటి మోసం చేసే పార్టీని ప్రశ్నించే గొంతు లేకపోతే రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తారని అన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు కొరకు మన గాలి అనిల్ కుమార్ ని గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో 20 వార్డ్ అయూబ్, 21జఫ్ఫార్, 23 ఆరిఫ్, లవన్ మాజీ పట్టణ అధ్యక్షులు మోహిఉద్దీన్, యాకుబ్, నామ రవికిరణ్, బండి మోహన్, అబ్దుల్ల, లక్కీ శ్రీనివాస్, మంజుల, పద్మజ, రాజా రమేష్, దత్తు, రమేష్, ఇబ్రహీం, సందీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ సమావేశానికి తరలిన సీపీఐ నాయకులు




**చేర్యాల ప్రజాజ్యోతి :** మతోన్మాద బీజేపీ, నిరంకుశత్వ బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కోరారు. సీపీఐ పార్టీ బలపర్చిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు, ముఖ్య కార్యకర్తల సమావేశం భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ లో జరిగే సభకు శనివారం చేర్యాల నుండి సీపీఐ ముఖ్య నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలకు పాల్పడుతూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పరిశ్రమలు నెలకొల్పకుండా విభజన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతుందని, పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఏమాత్రం భర్తీ చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కుటుంబ నియంత పాలన కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, రామగళ్ల నరేష్, పొన్నబోయిన మమత, నంగి కనకయ్య, గజ్జల సురేందర్, ఎగుర్ల ఎల్లయ్య, అందె బాబు, బీ. వరలక్ష, కె. విజయ, కొన్నింటి రాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్..

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా ఇసుకపాయ తాండా గ్రామపంచాయతీ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన ఎంపీపీ జంగం శ్రీనివాస్ అలాగే అటుగా వెళుతున్నప్పుడు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి మంచి చెడ్డలు తెలుసుకుని బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి డబల్ బెడ్ రూమ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వ అభ్యర్థిని గాలి అనిల్ కుమార్ మన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల రైతు బంధు సురేష్ గౌడ్, ఎంపీటీసీ దత్తు, నాయకులు మాణిక్ రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, జె రమేష్, నెహ్రూ, సర్దార్, శంకర్, సంతోష్ ,గోపాల్, రాములు,తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు కోతలు... జనాలకు వాతలు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కుకునూరు పల్లి :** కారు గుర్తుకు ఓటు వేయకుండా కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడగొట్టి చాలా పెద్ద తప్పు చేశామని, కాంగ్రెస్ పార్టీ ఏదో చేస్తుందని భ్రమపడ్డామని ప్రజలు బాధ పడుతున్నారని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కొండపాక మండల వైస్ ఎంపీపీ దేవి రవీందర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్ర జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, కొండ పోచమ్మ డైరెక్టర్ పచ్చమట్ల లక్ష్మణ్ రాజు, చిన్న కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ కర్రోల్ల కనకయ్యలు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా వారు కుకునూరు పల్లి మండలం రామచంద్రాపురం, రాయవరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరుతో బిజెపి పార్టీ, కులం పేరుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, కుల మతాల పేరు మీద ఈ పార్టీలు పబ్బం గడుపుకొని ఓట్లు వేయించుకోవాలని రెండు పార్టీలు కట్టుకథలు అల్లుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కరెంటు కోతలు జనాలకు వాతలు అన్నట్లుగా ఉందని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మరో సారి మోసపోతామని, కులం మతం పేరుతో ఓట్ల రాజకీయానికి పాల్పడుతున్న బిజెపికి ఓటు వేస్తే అధో గతేనని, వెంకటరామి రెడ్డికి అమూల్యమైనటు వంటి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం గంపల రాజు, మాజీ సర్పంచ్ సుమన్, బైరి మల్లేశం, మాజీ ఎంపీటీసీ నర్సింలు, మాజీ సర్పంచ్ గణేష్, రాం చంద్రాపురం బీ ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు కర్ణాకర్, మాజీ ఉప సర్పంచ్ మల్లేశం, సుదర్శన్ ముదిరాజ్, బాలు, స్వామి ప్రదీప్ యాదవ్, కొండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి:** మెదక్ ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మద్దతుగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో డోర్ టు డోర్ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ప్రజలకు కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు చందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేపట్టానికే కానీ అభివృద్ధి చేయడానికి పనికిరారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు మెదక్ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు . కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గ్యార మల్లేశం గొడుగు గణేష్ గ్యార సురేష్ గ్యార తిరుపతి కోదాది క్రాంతి గ్యార రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదు

– మాజీ మండలాద్యక్షుడు చెదలు సత్యనారాయణ



**కథలాపూర్, మే 4(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పక నెరవేరుస్తుందని, ఇచ్చిన వాగ్దానాలను, హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ కథలాపూర్ మాజీ మండలాద్యక్షుడు చెదలు సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని చింతకుంట రాజారాం తండాలో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్తిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయం చేస్తూ ప్రజలపై దగా, మోసం చేస్తూ అన్యాయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుంది, రైతుల కోసమే కొట్లాడుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట శంకర్, వంగ మహేష్, తోట నరేష్, రమేష్, మల్లేశం, గంగారెడ్డి, బోదాసు నర్సయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బీజేపీ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలి

– న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చలపతిరావు



**గోదావరిఖని, మే 4 (ప్రజా జ్యోతి)** ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ బిజెపిలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు పిలుపునిచ్చారు. శనివారం గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ పార్లమెంటు ఎన్నికలు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో జరుగుతున్నాయని ,ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును, బావి జీవితాలను నిర్ణయించ బోతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రజలు, రాష్ట్రాల హక్కులపై దాడులు తీవ్రమయ్యాయని ఆరోపించారు. కార్మికులు, రైతాంగం, దళితులు, ట్రైబల్స్, మహిళలు, ప్రతిపక్షాలు, ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు, పార్లమెంటరీ సంస్థలు, మైనార్టీలు, ప్రత్యేకంగా ముస్లింలపై తీవ్రమైన దాడులు కొనసాగించాయన్నారు. ఫాసిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసే ప్రమాదం ముంచుకొస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ జాతులు, భాషలు, సంస్కృతులు, మతాలతో వైవిధ్యం గల దేశ చరిత్రను బిజేపీ వక్రీకరిస్తుందని మండి పడ్డారు. ఒకే జాతి, ఒకే సంస్కృతి (హిందూ), ఒకే భాష, ఒకేసారి ఎన్నికలు, ఒకే పార్టీ, ఒకే నాయకుడని, హిందుత్వం పేరుతో హిందూ మత రాజ్యాం గా దేశ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రచారం సాగిస్తుందని ఆరోపించారు. సమాఖ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసి కేంద్రీకృత ఫాసిస్టు రాజ్యాన్ని తేవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. కులం, మతం, భాషల పేరిట ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి చీలుకలు సృష్టిస్తుందన్నారు. సిబిఐ, ఈడి, ఐటీలను వినియోగించి ప్రతిపక్షాలపై దాడులు, ముఖ్యమంత్రులను సైతం అక్రమ అరెస్టులు, జైల్లో నిర్బంధించడం, మీడియా యజమాన్యాలతో సహా అన్ని వర్గాల పై దాడులు తీవ్రమయ్యాయని అన్నారు. రైతు వ్యతిరేకంగా 3 కార్పొరేట్ చట్టాలను రద్దు, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, తదితర సమస్యలపై పోరాడుతున్న రైతంగం పై, మద్దతు ధర ఇచ్చిన మేధావులు వార్తలు రాసిన ప్రాతికేయులపై కూడా కేసుల దేశద్రోహ కేసులు బనాయించారని వాపోయారు. బీమా కోరేగాం కేసులో అనేకమంది మేధావులను ఐదు సంవత్సరాలుగా విచారణ లేకుండా జైల్లో నిర్బంధించారని అన్నారు. దేశంలో వేలాదిమంది విచారణ లేకుండా ఉపచట్టం కింద జైళ్లలో మగ్గుతున్నారన్నారు. దేశాన్ని ప్రజలను తీవ్ర సంక్షోభానికి గురిచేసిందని కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను పునాదిగా చేసుకొని ఆర్ఎస్ఎస్ బిజెపి అధికార పీఠాన్ని చేజిక్కించుకుందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో హిందూ బ్రాహ్మణీయ మత పునాదులను సంఘటిత పరుచుకుందన్నారు. ఈ దాడులకి చట్టబద్ధత కల్పించడానికి 2024. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపుకి తీవ్రంగా ప్రయత్నిస్తుంది అన్నారు. హిట్లర్ వారసత్వంగా దేశంలో పాసిజాన్ని నెలకొల్పడానికి ఈ ఎన్నికలలో గెలుపు కుట్రలు కుతంత్రాలతో తన విష ప్రచారాన్ని సాగిస్తుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ,దాని భాగస్వామ్య పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించాలని,ప్రజా ఉద్యమంలో పాల్గొనే ప్రజా స్వామ్యవాదులను గెలిపించాలని పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే. రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ,ఈ. నరేష్, ఏ వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్,కే.మల్లేష్, మేరగు చంద్రయ్య, ఎం.దుర్గయ్య, బతుకుల రాజన్న,ఎం.కొమరయ్య , డి. రాజేశం, కె.ఎల్లయ్య, సిహెచ్ అబేద్నేగో, వి.సాంబయ్య, సమ్మెట తిరుపతి, పి.రమేష్,పి.వెంకటస్వామి, కుమారు, సుధాకర్, దూలం సతీష్, ఈ. బాబు,ఎం పద్మ, మాలెం తిరుపతి, జనగామ రాజన్న పాల్గొన్నారు.

## ఉన్నతమైన భత్రతా ప్రమాణాలు

# పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగవు

– మెట్‌పల్లి డీఈ తిరుపతి



**మెట్‌పల్లి ప్రతినిధి మే 04 ( ప్రజా జ్యోతి) :** ఉన్నతమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరుగవని, విలువైన ప్రాణాలు రక్షించుకోవచ్చని మెట్ పల్లి డీఈతిరుపతిఅన్నారు. శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మెట్ పల్లి మండల పరిషత్ లో ఏర్పాటు చేసిన కార్మికుల అవగాహన సదస్సులో పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్ ధరించి, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలని కోరారు. తను పని చేయవలసిన ఫీడర్ పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని, రెండు ఫీడర్ల క్రాసింగ్ లు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినియోగదారులను కూడా జాగృతం చేసే బాధ్యత విద్యుత్ ఉద్యోగులు తీసుకోవాలని అన్నారు. రైతులు వ్యవసాయ పంపు సెట్లకు ఫైబర్ బాక్స్ లు అమర్చుకోవాలని, ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెము కొరకు జీఐ వైరు వాడవద్దని, తడిబట్టలకు ఇన్సులేషన్ పాడై పోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని ఇందుకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా షాక్ కు గురైతే రక్షించాలన్న ఆత్రుతతో తాకరాదని, ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలనిసూచించారు. రైతులు తమ పంటలను అడవి పందుల బారి నుండి రక్షణ కొరకు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే నేరమని, చేపల వేటకు కరెంటు వాడవద్దని, ఒకవేళ అలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మనుషులు, మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని ఉద్బోధించారు. ఈ సదస్సు లో ఏడీఈ లు మనోహర్, శ్రీనివాసరావు, ఏఈ లు అమరేందర్, వినీత్, సతీష్, శివకుమార్, నవీన్, సబ్ ఇంజినీర్ లు కార్మిక నాయకులు లక్ష్మణ్, రవి, సురేష్, నూనె లక్ష్మణ్ 60 మంది సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీలో పని వేళలు

# మార్చాలని ఏఐటీయూసీ నిరసన



**గోదావరిఖని, మే 4 (ప్రజా జ్యోతి)** ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఓసిపి ఫైవ్ లో పని వేళలు మార్చాలని ఏఐటియూసి నిరసన వ్యక్తం చేసింది. శనివారం ఓసిపి ఫైవ్ లో యూనియన్ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వైసిపి పై కార్యదర్శి ప్రభుదాస్ మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్ లలో పని చేస్తున్న కార్మికులు ఎండ తీవ్రత వల్ల విధులు సరిగా నిర్వహించడం లేదని, షిఫ్ట్ వేళలు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని ఏడు జిల్లాలు ఇప్పటికే 45 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి) హెచ్చరికలు జారీ చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆరోగ్య శాఖ పరిస్థితి తీవ్రతను నొక్కి చెబుతూ వడగాలుల ప్రభావం ఎక్కువ ఉందని ఆరెంజ్ అలర్టు కూడా జారీ చేసిందన్నారు. విపరీతమైన ఉష్ణోగ్రతల ప్రభావం కోల్ బెల్ట్ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుందని, ఇప్పటికే ఓపెన్-కాస్ట్ ఉద్యోగులు అధిక ఉష్ణోగ్రతలు,వడగాలుల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులలో ఓపెన్ కాస్ట్ లలో పనిచేయడం వలన కార్మికులు వడదెబ్బతో పాటు వివిధ అనారోగ్య సమస్యలకు గురవుతారని తెలిపారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని, ఓపెన్-కాస్ట్ షిఫ్ట్ సమయాల్లో మార్పును అత్యవసరంగా మార్చాలని యాజమాన్యానికి గత నెలలో లేఖ రాసినప్పటికి యాజమాన్యం ఇంతవరకు ఓసిపి లలో పని చేస్తున్న ఉద్యోగులకు షిఫ్ట్ వేళలు మార్చలేదని తెలిపారు. తక్షణమే షిఫ్ట్ సమయాల్లో మార్పులు చేయాలని, కార్మికుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రాజెక్టు గారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, చంద తిరుపతి, రాయుడు శ్రీనివాస్, చీకటి అంజయ్య, గోవింద రాజులు, భక్తి శ్రీనివాస్, దాసరి సురేష్, సోమ నర్సయ్య, ఆవుల సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, మహిళా నాయకురాలు నర్మద తో పాటు కార్మికులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాతో

# అమ్మాయిని వేధించిన వ్యక్తి పై కేసు నమోదు

● జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి




**జమ్మికుంట, మే4( ప్రజా జ్యోతి):** ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాని క్రియేట్ చేసి అసభ్యకరంగా ఓ అమ్మాయి గురించి చాట్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చున్నదాని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు..జమ్మికుంట సి ఐ రవి చెప్పిన కథనం ప్రకారం జమ్మికుంట పట్టణానికి చేసిందిన అమ్మాయితో తన ఇంటర్ బ్యాచ్ మెంట్ అయిన హన్మకొండ కు చెందిన సుమంత్ ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ను క్రియేట్ చేసి అమ్మాయి అవమాన పడేలా అసభ్యకరంగా అమ్మాయి వల్ల అన్నకు ఇన్‌స్టాగ్రామ్ లో మెసేజ్ చేస్తూ వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమంత్ పై కేసు నమోదు చేశామని అన్నారు.. సోషల్ మీడియా వివిధ యాప్లలో తమ సొంత సమాచారంతోనే ఖాతాలు క్రియేట్ చేసుకోవాలని ఫేక్ ఖాతాలు క్రియేట్ చేసి ఇతరుల హక్కులను భంగం కలిగించే విధంగా మెసేజ్ లు పంపిన ,ఎవరైనా మహిళలను అసభ్యంగా వేధించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాని అన్నారు.

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్





**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మే - 04:** హజ్ యాత్రీకులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వ్యాక్సినేషన్ వేసినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ జి .వి శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా ఆసుపత్రి నందు గల తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోనే డయాగ్నస్టిక్ హబ్ వద్ద ప్రత్యేక వాక్సినేషన్ శిబిరం ఏర్పాటు చేశామని, హజ్ యాత్రికులు వ్యాక్సినేషన్ కోసం హైదరాబాద్ వెళ్లకుండా మన జిల్లా కేంద్రంలోనే వ్యాక్సిన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరంలో మొత్తం 22 మందికి క్వాడ్రివాలెంట్ మెనింగోకోకల్ మెనిన్ జైటీస్ వ్యాక్సిన్ సీజనల్ ఇన్ ఫ్లూఏంజా వ్యాక్సిన్ , ఓరల్ పోలియో వ్యాక్సిన్ లు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రమాకాంత్, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ పి. కృపాబాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**జగిత్యాల రూరల్, మే 4, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని టీఆర్ నగర్ 47వ వార్డులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ పార్టీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెల్ల రవిందర్,కొండ శ్రీనివాస్,షేక్ సిరాజ్,పోలోజి శ్రీనివాస్,కొండ వేణుగోపాల్,షేక్ దస్తగిరి,ముద్ధిన యాదగిరి,జెల్ల సదానందము,సంటి ప్రశాంత్,బాబా గౌడ్,అజీమోద్దీన్,విగ్నేష్, సింగం గంగరాజం,షేక్ ఇమ్రాన్, బల్లని సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేహా పాఠశాలను

# సందర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, 04( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నేహా పాఠశాలను శనివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించారు. ఎమ్మెల్యే విజయరమణారావు జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు ను నేహా పాఠశాల ప్రిన్సిపాల్ అన్నమనేని స్వప్న సంతోష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేహా పాఠశాల యజమాన్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



**ఇల్లంతకుంట మే 4 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ తోనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ వుట్కూరి రమణారెడ్డి అన్నారు. శనివారం రేపాక గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను కూలీలకు వివరించారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్, ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం, ముడపెల్లి చెందు, గన్నేర్వరం శ్రీను, వార్డు నెంబర్లు కమల్ల శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లవ్వ, గూడ బాబు ,యాదగిరి,నందిరెడ్డి ,రామలింగారెడ్డి ,వినయ్ రెడ్డి, రొండ్ల శ్రీను, రేపాక కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**ఇల్లంతకుంట మే 4 (ప్రజా జ్యోతి)** మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో సింగరాయకుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ రాష్ట్ర బృందం సభ్యులు శనివారం రోజున పరిశీలించారు. జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ కూలీలతో కొలతలపై చర్చించి , కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించి కూలీలను చెల్లింపుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ శేషాద్రి , సభ్యులు అభయ్ కుమార్ , ఏపీడి నర్సింలు , ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి ఏపీవో చంద్రయ్య, ఈసీ అర్షద్ పాషా , టిసిఎస్ డి ఆర్ పితిరుమలేష్ , సిసి శ్రీకాంత్ , పంచాయతి కార్యదర్శి సంధ్య, ఆశా కార్యకర్తలు, టెక్నీకల్ అసిస్టెంట్ లు వెంకటయ్య, హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ , మేట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు భత్రతా ప్రమాణాలు

– మెట్‌పల్లి డీఈ తిరుపతి



**కోరుట్ల మే 4 ప్రజా జ్యోతి:** ఉన్నత భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను నివారించి విలువైన ప్రజల ప్రాణాలు పరిరక్షి%శీ%చవచ్చని మెటుపల్లి డీఈ తిరుపతి అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం కోరుట్ల స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్మికుల అవగాహన సదస్సులో డీఈ పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్ ధరించి, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలని కోరారు. తను పని చేయవలసిన ఫీడర్ పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని, రెండు ఫీడర్ల క్రాసింగ్ లు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని కోరారు. వినియోగదారులను జాగృతం చేసే బాధ్యత విద్యుత్ ఉద్యోగులు తీసుకోవాలని అన్నారు. రైతులు వ్యవసాయ పంపు సెట్లకు ఫైబర్ బాక్స్ లు అమర్చుకోవాలని, ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెము కొరకు జీఐ వైరు వాడవద్దని, తడిబట్టలకు ఇన్సులేషన్ పాడైపోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని ఇందుకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా షాక్ గురైతే రక్షించాలన్న ఆత్రుతతో తాకరాదని, ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలని సూచించారు. రైతులు తమ పంటలను అడవి పందుల బారి నుండి రక్షణ కొరకు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే నేరమని, చేపల వేటకు కరెంటు వాడవద్దని, అలాంటి సంఘటనలు దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మనుషులు, మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని ఉద్బోధించారు. ఈ సదస్సు లో ఏడీఈలు అంజనేయరావు , రఘుపతి , ఏఈ లు సబ్ ఇంజినీర్ లు కార్మిక నాయకులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల ప్రచారం

– మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మమేకం





**సిరిసిల్ల, మే 4, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో భాగంగా రైతు బజార్ వద్ద హెూటల్ లో టీ తాగి, ఈ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం నుంచి నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో ఉన్న మార్కెట్ తోపాటు, అక్కడ ఉన్న ప్రజలు కార్మికులతో ముచ్చటించారు. పలువురి ఇళ్లకు వెళ్లి ఓటుని అభ్యర్థించారు. పట్టణంలో మూడు నాలుగు వార్డుల్లో కార్నర్ మీటింగ్లను కూడా నిర్వహించారు.



దీంతో కేటీఆర్ ఉదయం పర్యటనతో సిరిసిల్ల పట్టణంలో సందడి నెలకొంది.

